

నీటిపారుదల మరియు
పౌరసరఫరాల శాఖమాత్యులు
కెప్టెన్
శ్రీ నలమాద ఉత్తమ్
కుమార్‌రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు

అనుదినం జనస్వరం

ఉమ్మడి
నల్లగొండ జిల్లా

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ADVT Feature

పేజీలు : 08 | జూన్ 2024 | ప్రత్యేక అనుబంధం

ద లీడర్

- జనం మెచ్చిన నాయకుడు
- నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి
- ఎటు చూసినా అభివృద్ధిలో ఉత్తమ్ మార్క్
- రాష్ట్రంలో నెంబర్ వన్ నియోజకవర్గంగా అవతరించనున్న హుజూర్‌నగర్

వివరాలు 3వ పేజీలో..









ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు ఉత్తమ్

● మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్యోగ, రాజకీయ జీవిత విశేషాలు...

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణలో కాంగ్రెస్ సీనియర్ నేతల ప్రస్థావన వచ్చిందంటే అందులో ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేరు కచ్చితంగా ఉంటుంది. దాదాపు మూడు దశాబ్దాలుగా పార్టీకి నమ్మిన బంటుగా, ఆపత్కాలంలో ఆపద్బాంధవుడిలా నిలుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి తొలి పోరులోనే ఓటమిని ఎదుర్కొన్నారు. అయినా బెదరకుండా ఓటమి చెందిన స్థానం నుంచే మరోసారి బరిలో నిలిచి విజయఢంకా మోగించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వరుస విజయాలతో దూసుకెళ్తున్నారు. గతంలో ఓసారి మంత్రిగా చేసిన ఆయన, తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరోసారి మంత్రి స్థానాన్ని దక్కించుకున్నారు. ఆయనే హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఆయన ప్రస్థానంపై ప్రత్యేక కథనం.



ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూర్యాపేటలో 1962, జూన్ 20న జన్మించాడు. అతని తల్లిదండ్రులు పురుషోత్తం రెడ్డి, ఉషారాణి. అతని స్వగ్రామం సూర్యాపేట జిల్లాకు చెందిన తిరుమలగిరి మండలంలోని తాటిపాముల. అతను బియస్సీ చేసాడు. అతను భారత వైమానిక దళంలో పైలట్ గా కూడా తన సేవలనందించాడు. అతను ఎం.ఐ.జి 21, ఎం.ఐ.జి 23 విమానాలను నడిపాడు. అతను రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి విదేశీ ప్రయాణాలలో సెక్యూరిటీ ప్రోటోకాల్ కంట్రోలరుగా తన సేవలనందించాడు.

రాజకీయ జీవితం

ఉత్తమ్ కుమార్ రెడ్డి తొలిసారిగా 1994లో కోదాడ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారిగా గెలుపొందారు. 2004 శాసనసభ ఎన్నికలలో కోదాడ నుండి రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నూతనంగా ఏర్పడ్డ హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి 2009 లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలిచాడు. కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో 2012 నుంచి 2014 వరకు గృహనిర్మాణ శాఖ మంత్రిగా పని చేశాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకష్ణ కమిటీ నివేదికపై చర్చించేందుకు 2011 జనవరిలో అప్పటి కేంద్ర హోం మంత్రి పి.చిదంబరం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ ప్రాంతం నుంచి ప్రాతినిథ్యం వహించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 2014, 2018 ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాడు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి 2018 ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుంచి గెలిచి అదే సంవత్సరం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహారెడ్డి పై 25,682 ఓట్ల మెజారిటీతో గెలిచాడు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కమిటీ అధ్యక్షునిగా 2015 నుండి 26 జూన్ 2021 వరకు పని చేశాడు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి, డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాడు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ యేడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీగా పనిచేసి ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన రఘువీర్‌ను అత్యధిక మెజారిటీలో విజయం సాధించడంలో తీవ్ర కృషి చేశారు.

నిర్వహించిన పదవులు

1994లో కాంగ్రెస్ తరపున కోదాడ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ
1999, 2004 ఎన్నికల్లో కోదాడ ఎమ్మెల్యేగా ఎన్నిక
2009, 2014లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నిక
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో 2012 నుంచి 2014 వరకు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు.
2014లో తెలంగాణ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు
2015 మార్చి 2 నుంచి 2021 జూన్ 26 వరకు టీపీసీసీ అధ్యక్షుడు
2018 ఎన్నికల్లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నిక
2018లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా
2019 లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ ఎంపీగా ఎన్నిక
2023 ఎన్నికల్లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నిక
2023 డిసెంబర్ 7 నుండి నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి పనిచేస్తున్నారు.




ప్రజలు మెచ్చిన నేత...

● ఎరగాని నాగన్న గౌడ్, ఐఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

ప్రజలు మెచ్చిన నేతగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గ ప్రజల ఆదరణ పొందుతూ ఓటమి ఎరుగని నాయకునిగా ముందుకు వెళ్తున్నారు. ఆయన పేరు చెబితేనే నియోజకవర్గ ప్రజలకు ఒక ధైర్యం ...భరోసా, ప్రజల కష్ట నష్టాలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేసే నాయకుడు. తన వద్దకు వచ్చే ప్రజలు, నాయకులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించడంతోపాటు ఆయా గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులను కూడా తెలుసుకొని వాటిని నెరవేర్చడంలో ఆయన దిట్ట. అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న తనను నమ్మి తన వద్దకు వచ్చే వారికి ఆపన్న హస్తం అందించడం ఆయన ప్రత్యేకత. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆయన ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయిన నాటి నుండి నేటి వరకు వేలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత ఆయనకు మాత్రమే దక్కుతుంది. ఉత్తంకుమార్ రెడ్డి లాంటి నాయకుడు మా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండడం మా అందరికీ గర్వకారణం.



పట్టు వదలని విక్రమార్కుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి

● తండు ప్రసాద్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజూర్‌నగర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కానీ, అభివృద్ధి పనులైన చేపట్టాలనుకుంటే పట్టు వదలని విక్రమార్కుడులా వాటిని సాధించడం మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి మాత్రమే సాధ్యం. నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ న గర్ పట్టణానికి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనదే. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ద డంలో ఆయన చూపిన చొరవ మరువలేనిది. పట్టణంలో ఏ ప్రభుత్వ కార్యాలయ నిర్మాణమైన ఆయన చేపట్టినవే.రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా రూపుదిద్దుకోవడం ఖాయం.



ద లీడర్...



- జనం మెచ్చిన నాయకుడు
- నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి
- ఎటు చూసినా అభివృద్ధిలో ఉత్తమ్ మార్క్
- రాష్ట్రంలో నెంబర్ వన్ నియోజకవర్గంగా అవతరించనున్న హుజూర్‌నగర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

అభివృద్ధికి పెట్టింది పేరు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, ఆయన ఎక్కడ అడుగుపెట్టిన అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయం. నిస్వార్థ రాజకీయాలను కొనసాగిస్తూ నిజాయితీగా ముందుకు వెళ్లడంలో ఆయనకు ఆయనె సాటి...

1962 జూన్ 20న జన్మించిన ఉత్తంకుమార్ రెడ్డి

కెప్టెన్ గా దేశ రక్షణ కోసం పోరాటం చేయడంతో పాటు రాష్ట్రపతి భవన్ లో ఉన్నతాధికారిగా విధులు నిర్వహించి ప్రజాసేవ కోసం రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారం లోనూ, అభివృద్ధి చేయడంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయం. 1994లో రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేసిన ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా గెలుపొంది సంచలన విజయాలు సాధించడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ఆ శాఖ పనితీరులో నూతన ఒరవడి సృష్టించడం ఆయనకే సాధ్యమైంది. ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ ల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఐదు నెలల్లోనే ఆయా శాఖల్లో పెను మార్పులకు, సంచల నిర్ణయాలకు శ్రీకారం చుట్టడం జరిగింది.

ఎటు చూసినా ఉత్తమ్ మార్క్ అభివృద్ధి.....

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్నగర్ లో ఎటు చూసినా ఉత్తంకుమార్ రెడ్డి అభివృద్ధి మార్క్ స్పష్టంగా కనిపిస్తుంది. తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో ఆర్డీవో తదితర కార్యాలయాలతో పాటు రాష్ట్రంలోని ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం కోర్టు నిర్మాణం చేపట్టడం జరిగింది. పెరిగిన ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బంది పడుతున్నాడంతో ప్రధాన రహదారి అభివృద్ధి తోపాటు డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించి పట్టణానికి నూతన శోభ తీసుకురావడం జరిగింది.

మోడల్ కాలనీ నిర్మాణం...

హుజూర్ న గర్ పట్టణం లో నివాసాలు లేక అద్దె ఇళ్లలో నిరుపేదలు ఇబ్బందులు పడుతుండడంతో సొంతింటి కల నిజం చేయడమే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మోడల్ కాలనీ నిర్మాణం చేపట్టారు పట్టణ పరిధిలోని పనికిరిగట్టు వద్ద గల దేవాలయ భూమిని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించి కాలని నిర్మాణం చేపట్టారు. 2014లో గృహ నిర్మాణ



మంత్రిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి 77.31 ఎకరాలలో రూ. 142.51 కోట్లతో మోడల్ కాలనీ నిర్మాణం చేపట్టి 80 శాతం పనులు పూర్తి చేయించారు. అనంతరం రాష్ట్రంలో రెండు దఫాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తో సదరు కాలనీ నిర్మాణం పూర్తి చేయలేదు. దీంతో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే నిధులు మంజూరు చేయించి కాలనీ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చేపట్టారు.

విద్యారంగానికి పెద్దపేట...

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్‌లో విద్యారంగ అభివృద్ధికి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల ను మంజూరు చేయించడంతోపాటు బోధన సిబ్బందితోపాటు ఇతర సామాగ్రి కొనుగోలుకు నిధులు మంజూరు చేయించడం జరిగింది. అంతేగాక గతంలో హుజూర్ గర్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలోనూ ఆయన కృషి మరువలేనిది.

పిలిస్తే పలికే నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సింగారపు అరుణా సైదులు, మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-మఠంపల్లి



కార్యకర్త కష్టం వచ్చిందంటే పిలిస్తే పలికేనేత మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి అని మాజీ జెడ్పిటిసి సింగారపు అరుణాసైదులు అన్నారు. నవతెలంగాణ తో మాట్లాడుతూ గతంలో మంత్రిగాఉన్న,ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉన్న అభివృద్ధి చేయడంలోనూ,కార్యకర్తలను ఆదుకోవడంలోనూ ముందున్నాడన్నారు. తాను జడ్పిటిసిగా ఉన్న సమయంలో ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో గ్రామాలలో తాగునీటి ట్యాంకులు బోర్లు మంజూరు చేయించానన్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. వారు చేసిన అభివృద్దే నేడు మండలంలో వేలాది ఓట్ల మెజార్టీరావడం జరిగిందన్నారు. చౌటపల్లి నుండి మేళ్లచెరువు వరకు బిటి రహదారి నిర్మాణం, బక్క మంతులగూడెం నుండి వేళ్ళచెరువుకు రహదారి నిర్మాణం,కస్తూరిబా పాఠశాల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. రానున్నకాలంలో మరింత అభివృద్ధి జరగబోతుందన్నారు. గ్రామాల్లో ఉత్తంకుమార్ రెడ్డి చేసేఅభివృద్ధి చూసి ప్రజలంతా వారివైపే ఒకే తాటిపైకి రావటం జరిగింది అన్నారు.

నవతెలంగాణ

అభివృద్ధి దిశగా పాలకీడు మండలం

- మంత్రి ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి పరుగులు పెడుతోంది
- ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు
- జఠిలమైన సమస్యలకు శాశ్వత పరిష్కారం

నవతెలంగాణ-పాలకీడు

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోనే పాలకీడు మండలాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా భావించే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇక్కడ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లలో సైతం ఇక్కడి ప్రజలు తమ వెంట ఉన్నారని, ఎంపీపీ, జెడ్పీటీసీ ఎప్పుడు తామే గెలిచామని, స్థానిక ఎన్నికలతో పాటు, ఎంపీ ఎమ్మెల్యే ఎలక్షన్లో ఎప్పుడూ తమ పార్టీకి మెజారిటీ ఇచ్చారని మంత్రి చెప్పుకోస్తుంటారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఇక్కడి అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని చెప్పిన విధంగానే, తమ నాయకుడు ఆచరణలో పెడుతున్నారని మండల నాయకత్వం స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయం తీసివేయగా మిగిలిన అనతి కాలంలోనే మండలంలో జరిగిన అభివృద్ధిని ఉదాహరించారు.





అభివృద్ధి కార్యక్రమాలు

1). 33 కోట్ల రూపాయలతో బిట్టె తండా లిఫ్ట్ నిర్మాణానికి రూపకల్పన చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణం పూర్తయితే మూసీ నది నుంచి నీటిని తీసుకోవడం ద్వారా, సాగర్ ఆయకట్టు చివరి రైతాంగం సుమారు 2500 ఎకరాలకు పైగా సాగునీటి కష్టాలు తప్పుతాయి. నాలుగు గ్రామాల రైతాంగానికి మేలు జరగనుంది. 2).మండలంలో అత్యంత పేరుగాంచి హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచిన జాన్ పహాడ్ దర్గా మౌలిక వసతులకు 14 లక్షల రూపాయలు కేటాయించి పనులు చేయించారు.3).

వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించడానికి యుద్ధ ప్రాతిపదికన డిఎంఎఫ్టి నుండి 50 లక్షల రూపాయలు కేటాయించి గ్రామాల్లో బోరు బావులు వేయించారు. 4).ఆర్అండ్‌బి లింకు రోడ్లు వెడల్పు చేయడానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే వాటికి మంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

5).అతి కొద్ది సమయంలోనే మండలంలో కోటి రూపాయలు కేటాయించడం ద్వారా, ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేశామని ఎంపీపీ జడ్పీటీసీలు తెలిపారు.6). మండలంలో కృష్ణా నది పరివాహక ప్రాంతాలైన గిరిజన తండాలు, కొన్ని గ్రామాలకు సాగర్ ఎడమ కాలువ పదవ నెంబర్ మేజర్ నీరు అందక రైతాంగం అనాదిగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఇప్పటికే కొంత నిర్మాణంలో ఉండి, కృష్ణానది అంచున నిర్మిస్తున్న జానపహాడ్ లిఫ్ట్ పనులపై మంత్రి దృష్టి సారించారు. స్థానిక నాయకత్వం, అధికారుల ద్వారా సమాచారం సేకరించిన ఆయన స్వయంగా పనులను పరిశీలించనున్నారు. సుమారు170 కోట్లతో నిర్మిస్తున్న ఈ లిఫ్ట్ సామర్థ్యాన్ని మరింత పెంచి, మరింత వ్యవసాయ భూమికి నీరు అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందన్నారు. వీటితో పాటు తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును పూర్తిస్థాయిలో ప్రజలకు అందించడానికి మంత్రి ఆదేశాలతో పని చేస్తున్నట్టు ఎంపీపీ గోపాల్ నాయక్, జడ్పిటిసి బుజ్జి మోతిలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. 7). పాలకీడు మండలం నూతనంగా ఏర్పడి సుమారు 8 సంవత్సరాలు కావస్తున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. గత ప్రభుత్వంలో పక్కా భవనాల నిర్మాణానికి కొంత ప్రయత్నం జరిగిన ఆచరణ సాధ్యం కాలేదు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల అనుసారం వీటి నిర్మాణాన్ని సత్వరం పూర్తి చేయడానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని, నాలుగు రోజుల కోసం పరిశీలించి ప్రతిపాదనలు పంపడం జరిగింది. వీటిని నిర్మాణం త్వరలో పూర్తి అయితే ప్రజలకు అన్ని రకాల సేవలు ఒకే ప్రదేశం నుండి అందే అవకాశం ఉంటుంది.



అభివృద్ధి అంటేనే ఉత్తమ్ సార్

- మఠంపల్లి కృష్ణపట్టెలో లిఫ్ట్ ప్రదాత
- మట్టపల్లి వంతెనతో వన్నె
- లింకు రోడ్ల ఘనత
- ముడావత్ పార్వతీ కొండ నాయక్ ఎంపీపీ

నవతెలంగాణ-మఠంపల్లి



హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి అంటేనే ఉత్తం సార్ అని మఠంపల్లి ఎంపీపీ ముడావత్ పార్వతి కొండా నాయక్ అన్నారు. అభివృద్ధి విషయమై ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. గతంలో మంత్రిగా, నేడు తిరిగి మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణా పరివాహక ప్రాంతాలైన మట్టపల్లి, పాలకవీడు, చింతలపాలెం మండలాల్లో అనేక ఎత్తిపోతల పథకాలు ఏర్పాటుచేసి వేలాది ఎకరాల బీడు భూములను సాగులోకి తెచ్చి రైతాంగంలో చెరగని ముద్రవేశారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేందుకు మట్టపల్లి వద్ద కృష్ణా నదిపై 50 కోట్లతో రుసుములేని వంతెన నిర్మించి సూర్యాపేట, వరంగల్, ఖమ్మం, గుంటూరు, ఒంగోలు, తిరుపతి వంటి ప్రాంతాలకు దూరం తగ్గించారన్నారు. అభివృద్ధికి నోచుకోకుండా వెళ్లడానికి దారి సరిగా లేని తండాలకు గతంలో మంత్రిగా ఉన్న సమయంలో లింక్ రోడ్లు ఏర్పాటు చేసిన ఘనత ఆయనదని కొనియాడారు. మఠంపల్లి నుండి దామరచర్ల వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేయించారన్నారు. పులిచింతల ప్రాజెక్టుకు గురైన గ్రామాలకు మెరుగైన పునరావాసం కల్పించి చివరి భాధ్యత వరకు న్యాయం చేసిననేత అన్నారు. నాడు గృహ నిర్మాణ మంత్రిగా మండలంలో వందలాది గృహాలను పేదవారికి నిర్మించారని, హుజూర్‌గర్ పట్టణంలో 2,400 ఇండ్లు నిర్మించి పూర్తి అయ్యే దశలో ఉండగా ప్రభుత్వం మారిపోవడంతో నిర్మాణ దశ ఆగిపోయి పది సంవత్సరాలపాటు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.నేడు మంత్రి కాగానే నిధులు కేటాయించి ఆ గృహాలను పేదలకు పంచేందుకు సిద్ధం చేస్తున్నారన్నారు. మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, త్వరలో మిగిలిఉన్న పనులు పూర్తి చేస్తామన్నారు.

మైనార్టీల సమస్యల పరిష్కారంలో ఉత్తమ్ కృషి

- **జిల్లా మైనార్టీసెల్ నాయకులు ఎం.డీ.నిజామొద్దీన్**

నవతెలంగాణ- హుజూర్‌నగర్‌రూరల్



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోనూ, కేంద్రంలోనూ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కీలక భూమిక పోషిస్తున్నారని జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎం.డీ. నిజామొద్దీన్ అన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ... కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా పని చేసినప్పటి నుండి ఈ నియోజకవర్గాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించారని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి రూ.4 వేల కోట్లు కేటాయిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారని చెప్పారు. ఈ ప్రాంత ముస్లిములకు సబ్‌ప్లాన్ అమలు కోసం ఉత్తమ్ కుమార్‌రెడ్డి తీవ్ర కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. మంత్రులుగా, రాజ్యసభ సభ్యులుగా ముస్లింలకు అనేక అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనన్నారు. వక్ఫ్ భూములను కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని ఇప్పటికే రేవంత్ స్పష్టం చేశారని తెలిపారు. మైనార్టీలకు ఆర్థిక ఉద్ధరణ, సాధికారత కోసం కుల గణనను చేపట్టి.. ఉద్యోగాలు, విద్య, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మైనార్టీలతో సహా అన్ని వెనుకబడిన తరగతులకు న్యాయమైన రిజర్వేషన్లు కల్పిస్తుందన్నారు. మైనార్టీల సంక్షేమ బడ్జెట్‌ను రూ.4,000 కోట్లకు పెంచడంతో పాటు ప్రత్యేక మైనారిటీ సబ్ ప్లాన్ విద్య, ఉపాధి ఈక్విటీకి నిబద్ధత అబ్దుల్ కలాం తౌఫా-ఎ-తలీమ్ పథకం ఎంఫిల్ చేసిన మైనార్టీ యువతకు రూ.5 లక్షల సాయం, పీహెచ్‌డీ, పీజీ చేసిన మైనార్టీ యువతకు రూ.లక్ష సాయం చేస్తుందన్నారు. సిక్కు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ, మైనార్టీ సంస్థల్లో ఖాళీల భర్తీకి హామీ ఉర్దూ మీడియం టీచర్ల నియామకానికి ప్రత్యేక డీఎస్సీ నిర్వహించేందుకు కృషి చేస్తుందన్నారు. అన్ని మతాల పూజారులకు నెలకు రూ.పది నుంచి రూ.12 వేల గౌరవ వేతనం, ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికల కోసం భూమి ఇళ్లులేని మైనార్టీ కుటుంబాలందరికీ ఇంటి స్థలం ఇళ్లు లేని మైనార్టీ కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మైనార్టీలకు చెందిన కొత్తగా పెళ్లైన జంటలకు రూ.1.6 లక్షల సాయం, మతపరమైన హక్కులు, సంస్కృతి రక్షణ నిరుద్యోగ మైనార్టీ యువత, మహిళలకు సబ్సిడీ రుణాలు అందించడం కోసం సంవత్సరానికి 1,000 కోట్లు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ హామీలు అమలు చేయడంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి పాత్ర కీలకమని తెలిపారు.

అభివృద్ధిలో ఆయనకు ఆయనే సాటి...

- **గెల్లి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు, హుజూర్‌నగర్**

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఉత్తంకుమార్‌రెడ్డికి మరెవరు సాటి రారు. నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్‌తో పాటు అన్ని మండలాల్లో ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు చిరస్మరణీయం. సాగు, త్రాగునీటి రంగాలతో పాటు మౌలిక వసతులు కల్పనకు ఆయన చూపిన చొరవ మరువలేనిది. పార్టీలకతీతంగా ప్రజలందరికీ నేనున్నాను అనే భరోసా కల్పిస్తూ నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపే మచ్చలేని వ్యక్తిత్వం ఆయన సొంతం. నిరుపేదల సొంతింటి కల నిజం చేసేందుకు అపర భగీరథుని వల్లె పనిగిరి గట్టు మోడల్ కాలనీ పనులను చేపట్టడం ఇం దుకు నిదర్శనం.





















మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు











నేరేడుచర్ల మండలం శరవేగంగా అభివృద్ధి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొనతం చిన్నవెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన సారథ్యంలో మండలం శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ గతంలో ఎంపీ నిధుల నుండి సుమారు కోటి రూపాయలకు పైగా మండలంలోని అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు వేశారు. నేరేడుచర్ల మండల పరిధిలోని కమలానగర్ నుండి మేడారం వరకు సుమారు 26 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం.చిల్లేపల్లి నుండి దాసారం, అన్నారం మీదుగా సూర్యాపేటకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. దర్శించర్ల నుండి కల్మలచెరువు వరకు తారు రోడ్డు నిర్మాణం జరుగుతుందని, రామకృష్ణ తండ నుండి ముసోడ్డు తండా వరకు సుమారు మూడు కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం జరుగుతుంది.మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ నుండి గంట వారిగూడెం, సోమవారం మీదుగా ఆర్ అండ్ బి రోడ్డు వరకు రూ.3కోట్లా 60 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం. పాత నేరేడుచర్ల నుండి చింతకుంట్ల వయా శాంతినగర్, బట్టు వానికుంట వరకు తారు రోడ్డు నిర్మాణం జరిగింది. నేరేడుచర్ల మండల పరిధి , మున్సిపాలిటీలో మంచినీటి కొరత తీర్చేందుకు, బోర్లకు కాను బోరింగ్ మరమ్మత్తుల కాను సుమారు 85 లక్షల రూపాయలను విడుదలయ్యాయి. బూర్గుల తండ నుండి సోమప్ప దేవాలయం వరకు తారు రోడ్డు నిర్మాణం. కల్లూరు గ్రామం నుండి లాలాక్ష్మి పురం, మేడారం బ్రిడ్జి వరకు తారు రోడ్డు నిర్మాణం జరిగింది. రోళ్ళవారిగూడెం నుండి కోటయ్య గూడెం వరకు రూ. 60 లక్షల వ్యయంతో కారు రోడ్డు నిర్మాణం. పాత నేరేడుచర్ల రోడ్డు నుండి స్మశాన వాటిక మరియు కోదండరాంపురం వరకు తారు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. మండలంలోని బక్కయ్యగూడెం నుండి గడ్డిపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం. దాసారం ఎస్ఎస్పీ కాల్వ నుండి శ్రీరామ్ నగర్ వరకు బిటి రోడ్డు నిర్మాణం, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు శరవేతంగా జరుగుతున్నాయి.

అభివృద్ధికి చిహ్నం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

- మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ -హుజూర్ నగర్



హుజూర్ నగర్ నియోజకవర్గంలో గత ఐదుసార్లుగా ఎమ్మెల్యే గాను ఒకసారి ఎంపీగా గెలుపొందిన హుజూర్ నగర్ ప్రాంత అభివృద్ధికి చిహ్నంగా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమర్ రెడ్డి మారాడని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో తన ప్రత్యేక కృషి పట్టుదలతో రహదారులు తాగు సాగు నీటి రంగాలపై ప్రత్యేక దృష్టి సారించికొరతను తీర్చాడు అన్నారు అభివృద్ధి పైన దృష్టి సారించి ఈ ప్రాంతంలో ప్రధానంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం చిత్త శుద్ధితో కృషి చేసి నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందాడన్నారు అదే ఆయన గెలుపుకు సోపానాలుగా మారాయి అన్నారు రాజకీయాలకతీతంగా ఈ ప్రాంత అభివృద్ధి చేసిన ఘనత ఆయనకు దక్కిందన్నారు ప్రభుత్వంలో ఉన్న లేకున్నా అధికారంలో ఉన్న లేకున్నా నిత్యం ప్రజ హలో ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన పరిధిలో ఆయన కృషి చేశాడు అన్నారు నేడు రెండోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తదనంతరఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి అధికారులతో పర్యవేక్షణ చేసుకుంటూ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి తన వంతు కృషి చేస్తున్నాడు హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఓటమి లేని నాయకుడిగా ప్రజల మన్నన పొందుతూ ముందు గెలుతున్నాడు ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో అవినీతికి తావు లేకుండా మరింత కృషి చేస్తాడని ప్రజల మనసులో సుస్థిరమైన స్థానం సంపాదించుకొని ఓటమి లేని నాయకుడిగా ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపాడు







ప్రముఖ నాయకులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో...

అన్ని రంగాల్లోనూ అభివృద్ధికి కృషి

• రాష్ట్ర భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ మరియు కోదాడ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తానని భారీ నీటి పాదాల శాఖ మత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు గత పది సంవత్సరాలుగా నియోజకవర్గం లో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందన్నారు తాను 2011-12-13 సంవత్స రాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హుజూర్నగర్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేశానన్నారు హుజూర్నగర్ పట్టణంలో నిరుపేదలకు గృహ వసతి కల్పించాలని ఆలోచనతో స్థానిక రామస్వామి గట్టు వద్ద దేవాదాయ శాఖకు చెందిన 110 ఎకరాల భూమిని 20 కోట్లు కొనుగోలు చేసి ఆ భూమిలో నాలుగువేల ఇండ్లను మంజూరు చేశామన్నారు వాటిలో సుమారు 1600 ఇండ్లను 75% పూర్తి చేశామని అటు తదుపరి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో 10 సంవత్సరాలుఆగిపోయాయి అన్నారు మరల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికివిషయం ఎండ్ల నిర్మాణం ఆగిపోయిన విషయం తీసుకెళ్లి హుజూర్నగర్ క తీసుకువచ్చి ఆగిపోయిన ఇళ్ల నిర్మాణం పూర్తి కోసం 75 కోట్లు మంజూరు చేయించామన్నారు అదేవిధంగా మట్టపల్లిలో 50 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టామన్నారు గతంలో





తన మంత్రిగా ఉన్న సమయంలోనే హుజూర్నగర్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నూతన కోర్టు భవనం తహసీల్దార్ భవనం నూతన పోలీస్ స్టేషన్ సబ్ ట్రెజరీ ఆఫీస్ డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు ప్రస్తుతం ఆగిపోయిన అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు

హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గం లో 326 కోట్లతో నూతన రోడ్ల నిర్మాణం డబల్ రోడ్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు అదే విధంగా రెండు నియోజకవర్గాలలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా 85 పనులకు 124. 65 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టామన్నారు టౌన్ హాలు ఉన్నతీకరణకు ఒక కోటి రూపాయలు మంజూరు చేశామన్నారు పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద 40 కోట్లతో నూతన ఐటిఐ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు దొండపాడు ఎన్ హెచ్ 20 కోట్లు మంజూరు చేశామన్నారు లింగగిరి యాతవాకిళ్ళ జిల్లా డబల్ రోడ్డు నిర్మాణానికి 20 కోట్లు మంజూరు చేశామన్నారు చిలుకూరు జెర్రీ పోతుల గూడెం డబల్ రోడ్డు నిర్మాణానికి 16 కోట్లు మునగాల కీతవారి గూడెం డబల్ రోడ్డు నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేశామన్నారు సాగర్ ఎడమ కాలువ పరిధిలోని లిఫ్ట్ లన్నింటినీ ప్రభుత్వమే చేపడుతున్నట్లు తెలిపారు ఈ ప్రాంతంలో మిగిలిపోయిన సమస్యలన్నిటిని త్వరతే గతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని హుజూర్ నగర్ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన తెలియజేశారు.

ఉత్తమ్‌కుమార్ రెడ్డి నాయకత్వంలో లక్ష దాటిన మెజార్టీ

• భూక్యా మంజీ నాయక్, కాంగ్రెస్ మఠంపల్లి మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-మఠంపల్లి

హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉత్తంకుమార్‌రెడ్డి నాయకత్వంలో గడిచిన ఎంపీ ఎన్నికల్లో లక్ష మెజారిటీ దాటించారని మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య మంజీనాయక్ అన్నారు.ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఐదుసార్లు,ఎంపీగా ఒకసారి గెలిచారని తనరాజకీయ జీవితం మొదటిసారి తప్ప ఓటుమెరిగిన మహానాయకుడన్నారు. రాష్ట్రంలోనూ పార్టీ అధ్యక్షులు ఆయన నేర్పినక్రమశిక్షణ గతఅసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారం రావడానికి దోహద పడిందన్నారు. నియోజకవర్గంలో గత పాలకులకులు కిందిస్థాయి కార్యకర్తల, నాయకులపై ఎన్నో దాడులు తప్పుడు కేసులు పెట్టిన ప్రతిసారి పార్టీ కార్యకర్తలకు అండగా ఉత్తంకుమార్ రెడ్డి నిలిచి మాలో మనోధైర్యం నింపాడన్నారు,ఎమ్మెల్యే ఎన్నికల్లో 50వెలకు కొంత తక్కువ మెజార్టీ రావడంతో,ఎంపీ ఎన్నికలను ప్రెస్టేజ్ గా తీసుకున్నారు, తానే అభ్యర్థిలా విశిష్ట ప్రచారం చేశారన్నారు.నల్లగొండ పార్లమెంటు ఎన్నికల ప్రారంభ సభ మట్టపల్లిలో ఏర్పాటుచేసి ఊపు తీసుకొచ్చారన్నారు.ఉమ్మడి నల్గొండ చరిత్రలోనే రాణి మెజార్టీ ఈఎన్నికల్లో ఐదు లక్షల మెజార్టీ దాటించిన గొప్ప నాయకుడన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో లక్ష ఆరువేల మెజార్టీ వచ్చిందంటే ఉత్తంకుమార్ చేస్తున్న అభివృద్ధి, పార్టీ చేస్తున్న కృషి కారణమన్నారు. పార్టీకార్యకర్తలే తన తన పిల్లలుగా భావించే ఉత్తంకుమార్ రెడ్డి ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు.




గెల్లి అర్చన రవి
మున్సిపల్ చైర్‌పర్సన్, హుజూర్‌నగర్
ప్రజలే ముఖ్యమంటూ, ప్రజా శ్రేయస్సే ధ్యేయమంటూ, జీవితాన్ని ప్రజాసేవకే అంకితం
చేసిన జనహృదయనేత నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖమాత్యులు
శ్రీ కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కోతి సంపత్‌రెడ్డి
మున్సిపల్ వైస్ చైర్మన్
కొమ్ము శ్రీను
1వ వార్డు కౌన్సిలర్
జక్కుల శంభయ్య
2వ వార్డు కౌన్సిలర్
ఓరుగంటి నాగేశ్వరరావు
4వ వార్డు కౌన్సిలర్
దొంగర మంగమ్మ
5వ వార్డు కౌన్సిలర్
ములకలపల్లి రాంగోపి
6వ వార్డు కౌన్సిలర్
వేముల వరలక్ష్మి
7వ వార్డు కౌన్సిలర్
చిలకబత్తిని సౌజన్య
8వ వార్డు కౌన్సిలర్
బొల్లెద్దు ధనమ్మ
9వ వార్డు కౌన్సిలర్
గుండా ఫణీ కుమారి
10వ వార్డు కౌన్సిలర్
కస్తాల శ్రవణ్ కుమార్
11వ వార్డు కౌన్సిలర్
వెలిదండ సరిత
12వ వార్డు కౌన్సిలర్
తేజావత్ రాజానాయక్
13వ వార్డు కౌన్సిలర్
వడ్లాణపు త్రివేణి
14వ వార్డు కౌన్సిలర్
కోటా లక్ష్మీనర్సింహ్మారావు
15వ వార్డు కౌన్సిలర్
కారింగుల విజయ
16వ వార్డు కౌన్సిలర్
జక్కుల నాగేశ్వరరావు
17వ వార్డు కౌన్సిలర్

సివిల్స్ ప్రిలిమ్స్ మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని బీసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ విజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వెబ్ సైట్ tgbcstudy-circle.cgg.gov.in నందు ఈనెల 19 నుండి జూలై 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 7వ తేదీన అర్హత పరీక్షను ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్, నల్లగొండ లేదా 08682-220007 నందు సంప్రదించాలని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
9
బుధవారం జూన్ 19, 2024 www.navatelangana.com

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

నల్గొండ కలెక్టర్ గా సి.నారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం జెవివి రాష్ట్ర కార్యదర్శి ఎస్.వెంకటరమణారెడ్డి కలెక్టర్‌ను కలిశారు. ఆయనకు సైన్స్ మ్యాగజైన్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



నల్గొండ ప్రజల కోసం టీం వర్క్ చేద్దాం

- వచ్చే సోమవారం నుండి మండల స్థాయిలో కూడా ప్రజావాణి
- ప్రజల అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉందాం
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అందరూ కలిసి ఒక బృందంగా పనిచేద్దామని నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారుల తో సమావేశం అయ్యారు. రెవెన్యూ అంశాలతో పాటు, ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు చొరవ చూపించాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వారికి నమ్మకాన్ని, భరోసాను కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులన్నింటిని రానున్న 15 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఇందుకుగాను మండల స్థాయి నుంచి మొదలుకొని జిల్లా స్థాయి వరకు అధికారులు సిబ్బంది ఒక బృందంగా పని చేద్దామని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లుగానే, ఇకపై మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే సోమవారం నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, మండల స్థాయిలో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతి సోమవారం పూర్తిగా ప్రజలకు కేటాయించాలని, ప్రజావాణిలో రెవెన్యూ, సంక్షేమ, అభివృద్ధి, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైతే పంచాయతీ కార్యదర్శుల సేవలను తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించడం, కాని వాటికి ఒక మార్గం చూపించడం చేయాలని, నల్గొండ జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం అద్భుతంగా జరిగేలా సహకరించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని, ఎవరు గైర్హాజరు కాకూడదని సూచించారు.



ధరణి దరఖాస్తులపై దృష్టి సారించాలి

రెవెన్యూ అధికారులు ధరణి దరఖాస్తుల పరిష్కారం పై ముందుగా దృష్టి సారించాలని, ప్రత్యేకించి భూములకు సంబంధించి పొజిషన్లో ఉన్న రైతులు, టైటిల్ పరిశీలన, ప్రభుత్వ ప్రాధాన్యత, న్యాయపరమైన వివాదాల వంటి అంశాలపై ఎక్కువగా దృ ష్టి సారించాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే ఎందుకు తీరస్కరిస్తున్నామో స్పష్టంగా తెలియజేయాలని, ధరణికి సంబంధించిన రికార్డులు అన్నిటిని జాగ్రత్తగా నిర్వహించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని ధరణి దరఖాస్తులను 15 రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధరణికి సంబంధించి జీఎల్ఎం, కోర్టు కేసులు, జీపీఏ, నాలా, సక్సెసన్, మిస్సింగ్ సర్వే నంబర్, టిఎం-33 తదితర అన్ని అంశాలపై రెవెన్యూ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆర్డీవోలు వారి డివిజన్‌కు సంబంధించి పూర్తి నియంత్రణ కలిగి ఉండాలని, వారి లాగిన్‌లో ఉన్న అన్ని పిటీషన్లను పెండింగ్‌లో ఉంచుకోవద్దని తెలిపారు. తక్షణమే మీసేవ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించి మరోసారి ధరణిపై శిక్షణ ఇవ్వాలని, పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిశీలించాకే మీసేవ ఆపరేటర్లు పోర్టల్ లో అప్లోడ్ చేసే విధంగా వారికి సూచనలు జారీ చేయాలని, తప్పుగా అప్లోడ్ చేయకూడదని అన్నారు. భూముల సర్వేకి సంబంధించి సర్వేయర్లు జాగ్రత్తగా సర్వే పనులు నిర్వహించాలని, ఎక్కడ తప్పు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీవోలు రవి, శ్రీనివాసరావు, శ్రీరాములు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అన్ని మండలాల తహసిల్దారులు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, ఆయా విభాగాల పర్యవేక్షకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కేజీబీవీ, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బిసి హాస్టల్ లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సందర్శించారు. బీసీ హాస్టల్లో రికార్డులు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో మందలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలలో ఉన్న సందేహాలను ఉపాధ్యాయుల వద్ద నివృత్తి చేసుకోవాలని, మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు గ్రామ సందర్శనం చేసి తల్లిదండ్రులతో మమేకమై విద్యా భరోసా కల్పించాలన్నారు. అనంతరం మాడ్గులపల్లి మండలంలో నిర్మితమవుతున్న కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి పరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య ,ప్రత్యేక అధికారి వసంతకుమారి, ప్రధానోపాధ్యాయులు రమేష్ ,కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి, కాంతారెడ్డి పాల్గొన్నారు.



పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 15,16,1,13 వార్డులలో పర్యవేక్షించి, పాతబజార్‌లో ప్రభుత్వ కార్యాలయ నిర్మాణం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను పరిశీలించారు, వార్డుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సంబంధించిన అధికారులను ఆదేశించారు. సందర్భంగా మాట్లాడుతూ పట్టణ వార్డు అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తూ,ప్రతి వార్డులో కావలసిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తదితర అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తామన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పించి, పట్టణ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు.వచ్చే నెల చివరి వరకు ఖిల్లా గుట్ట పార్కింగ్ పనులు తదిత్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు .షాది ఖాన పనులు తదిత్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఖిల్లా బావి పునరుద్ధీకరణ చేపట్టాలని అన్నారు.డ్రైనేజీవాటర్ ఎస్టిపి వద్ద నీటిని శుద్ధిచేసి పట్టణ ప్రగతి పార్కులకు నీటిని వాడుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, ఏఈ రాజు, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశర్లు, హన్మంతు వెంకటేష్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్ నాయక్,కౌన్సిలర్లు భూదేవి సైదులు, జయ ప్రకాశ్, గాజుల మురళీ, స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు తదతరులు పాల్గొన్నారు.



ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శరత్ చంద్ర పవార్

- 2016 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా పోలీస్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా నూతన ఎస్పీగా శరత్ చంద్ర పవార్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీకి పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఎస్పీగా పనిచేసిన చందనా దీప్తి సికింద్రాబాద్ రైల్వే ఎస్పి గా బదిలీ కాగా ఆమె స్థానంలో 2016 బ్యాచ్ కు చెందిన శరత్ చంద్ర పవార్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్‌బీ డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ, శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, డీపీఓ, సిబ్బంది ఎస్పీకి పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.



రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

మునుగోడు : ఈనెల 19 ,20, 21 తేదీల్లో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులను జిల్లా, మండల కమిటీ సభ్యులు ,ప్రజాసంఘాల జిల్లా ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశం అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిర్వహించాల్సిన పోరాటాలకు ఈ శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మునుగోడు సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి , సాగర్ల మల్లేష్ , వీరమల్లు , కొంక రాజయ్య , ఎట్టయ్య లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలసిన సీపీఐ నేతలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణరెడ్డిని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నేతృత్వంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బొల్లగూరి నర్సింహా, టి. వెంకటేశ్వర్లు ఉన్నారు.





విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పదవ తరగతిలో ఉత్తీర్ణులైన మొదటి, రెండవ, మూడవ ర్యాంకు పొందిన విద్యార్థులకు మంగళవారం కొరివి వెంకన్న తన తల్లిదండ్రులైన కొరివి బుచ్చయ్య- సుశీల జ్ఞాపకార్థం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి ర్యాంకు పొందిన పొలాస శ్రీవిద్యకు రూ.20వేలు, రెండవ ర్యాంకు పొందిన పబ్బతిరెడ్డి సుష్మాకు రూ.10వేలు , మూడవ ర్యాంక్ అభ్యాతబుస్వరం కు రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎవరైనా పేద విద్యార్థులు చదువుల కొరకు కొరవి వెంకన్న సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని, ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్న వారి కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, టీచర్లు, ఇమ్మడి వెంకన్న, పందిరి రమేష్, బూరుగు కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయాలి : సీపీ ఐ (ఎం)

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

రైతులకు రెండు లక్షల రుణమాఫీ విడతల వారిగ కాకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఒకేసారి రుణమాఫీ చేయాలని , సిపిఐ (ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల వాతావరణం ముగిసిందని రాష్ట్రంలో ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీకరించాలని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు విత్తనాలను ఎరువులు సక్రమంగా అందించి నకిలీ విత్తనాలు అరికట్టాలని అన్నారు . ఈనెల 19,20,21 తేదీలలో హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సిపిఐ(ఎం) పార్టి రాజకీయ శిక్షణ తరగతులకు నార్కట్ పల్లి మండలం నుంచి 15 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. కావున ప్రతినిధులు అందరూ ఈ క్లాసులలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

- టాప్రా డిమాండ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఉద్యోగుల, పెన్షనర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లాశాఖ అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పాదూరి విద్యాసాగర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వాడపల్లి రమేష్, వనం వాణిశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న నాలుగు విడతల డీఏలను వెంటనే మంజూరు చేయాలని, రెండవ పిఆర్సీలో ఫిట్మెంట్ 30 శాతం అమలు చేస్తూ 1 జూలై 2023 నుండి అమలు చేయాలని, మెడికల్ అలవెన్స్ రూ.600ల నుండి రూ.2000లకు పెంచాలని, రూ.398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఈ హెచ్ ఎస్ కింద అన్ని ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులలో స్పెషలిస్టచే నాణ్యమైన వైద్యం అందించాలని, క్యాష్ లెస్ ట్రీట్మెంట్ చేయాలని, ఈ కుబేర్ లో పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, వాయిదాలు లేని చెల్లింపులు చేయాలని, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లుల్ని వెంటనే మంజూరు చేయాలని,రిటైర్డ్ ఉద్యోగులకు ఆదాయపు పన్నును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యాక్టు 1/2005, యాక్ట్ 37/2005 రద్దు చేయాలని, ఈపీఎఫ్ పెన్షనర్లకు కనీస వేతనం రూ.9000 తగ్గకుండా చూడాలని, వారికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



ఎస్సీఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

చండూరు : అడక్వసీ జీఓను రద్దు పరచి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు అన్ని కేటగిరి ప్రమోషన్లో న్యాయం చేయాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం కోరారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 85వ రాజ్యాంగ సవరణలు అనుసరించి యాక్ట్ 2001 ఆర్టికల్ 16 4(ఎ) అనుసరించి జీవో నెంబర్ 5 ద్వారా 14 ఫిబ్రవరి 2003 నుండి ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. ఈ జీఓ ద్వారా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్లో ఉన్నత హోదాలు దక్కినాయి. దీనిని జీర్ణించుకోలేని వారు అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి జీవో నెంబర్ 2, జనవరి, 9న 2004 ద్వారా అడక్వసీ అను పదం సాకుగా చూపి చాలినంత కోట అనగా ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం దాటనీయకుండా ఓపెన్ మెరిట్లోకి రానీయకుండా కేవలం 15శాతం, 6శాతం మాత్రమే అడ్జస్ట్ చేస్తున్నారు. ప్రతిభ అందరికీ సమానమని 50శాతం ఓపెన్ మెరిట్ లో ఉన్న అన్ని కులాల వారికి అవకాశం కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందన్నారు. . ఓపెన్ మెరిట్‌లో ఉన్న ఎస్సీ ,ఎస్టీలను కూడా జీఓ నెంబర్ 2 అడక్వసి అడ్డుపెట్టి ఎస్సీ ,ఎస్టీ రిజర్వేషన్లకు బదిలీ చేస్తున్నారన్నారు. దీని ద్వారా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులు నష్టపోతున్నారని తెలిపారు. జీవో నెంబర్ 2 లోనీ అడక్వసి అను పదాన్ని తొలగించి ఓపెన్ మెరిట్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను ఓపెన్ లోనే కేటాయించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సర్వీస్ కాలాన్ని మొదటి అపాయింట్మెంట్ తేదీ నుండి లెక్కింపు చేసి వారికి ప్రమోషన్లో న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్ ఎంపీటీసీల అసమర్థతతోనే ఎంపీపీ ఎన్నిక వాయిదా

- జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం

నవతెలంగాణ- చందూరు

కాంగ్రెస్ ఎంపీటీసీల అసమర్థత తోనే, పార్టీ నాయకుల కుట్రల వల్ల గత నెల జరగాల్సిన ఎంపీపీ ఎన్నిక ఇన్ని రోజులు వాయిదా పడిందని నేడు ఎంపీపీ ఎన్నికతో వారికి తగిన బుద్ధి చెప్పునట్టైందని జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. ఎంపీపీ ఎంపికలో విఫలమైనామని కొందరు కాంగ్రెస్ నాయకులు ఆరోపించిన తామే సఫలమయ్యామన్నారు. బీఆర్ఎస్‌కు మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు ఉన్నపటికీ మాపార్టీ ఎంపీటీసీని కాంగ్రెస్ లోకి తీసుకుపోయి ఎంపీపీ కావాలని, అనంతరం కాంగ్రెస్ కండువా కప్పాలని ప్రయత్నించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అధికారం ఉందని వాయిదా వేయించారు కానీ ఆపలేకపోయారని అన్నారు. చైర్మెన్ ఎన్నికకు మద్దతు ఇచ్చిఉంటే వైస్ ఎంపీపీకి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చేవాళ్లమని అన్నారు. గతంలో ఎంపీపీకి ఎన్నికకు మద్దతు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వాళ్ళ అధికారంలోకి రాగానే మాట మార్చారన్నారు. ఆయన వెంట, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు గోరిగి సత్తయ్య,, ఎంపీటీసీలు, అవ్వారి భాస్కర్, కావలి మంగమ్మ, అవ్వారి శ్రీనివాస్, చెరుపల్లి ఆంజనేయులు ఉన్నారు.



వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు పూజలు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు పచ్చగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని చెర్వుగట్టు గ్రామంలో మంగళవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు పడక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో వర్షాలు కూరవాలని ఊళ్ళో బొడ్రాయి కి , గ్రామం దేవుళ్ళకు పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ , గ్రామస్తులు చీర మల్లేష్,చీర బిక్షం,బండ లింగయ్య,కడగంచి శంకర్, మోటే లక్షణ్,మందుల నర్సింహా,కోడూరి మల్లయ్య,గంట శేఖర్,చీర శంకర్, మిర్యాల రమేష్,దయ్యాల స్వామి,చీర నరేష్, కొప్పె శ్రీశైలం,కోడూరి శివ, మచ్చ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు



ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం, మాలమహానాడు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీవో వీరస్వామి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాత బస్సులను కొనుగోలు చేసి వాటికి రంగులు వేసి ఫిట్నెస్ లేకున్నా ఫిట్నెస్ బస్సులుగా చూపిస్తూ బస్సులలో విద్యార్థులను స్కూల్‌లోకి తీసుకువస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. తక్షణమే ఆర్టీవో అన్ని ప్రైవేటు పాఠశాలలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా పట్టణ అధ్యక్షులు బట్టు శ్రీకాంత్ మాదిగ, మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, విద్యార్థి సంఘ నాయకులు నాగరాజు, సురేష్, గోపి, శ్రీను పాల్గొన్నారు.



వేతనాలివ్వాలని జీపీ కార్మికుల నిరసన

నవతెలంగాణ -దేవరకొండ

12 నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని, గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు వెంటనే ఇవ్వాలని మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో తాటి కోల్ గ్రామపంచాయతీ కార్మికులు నిరసన చేపట్టారు. ఎంపీడీవోను, గ్రామ ప్రత్యేక అధికారిని, గ్రామ కార్యదర్శిని ప్రతి నెల అడుగుతున్నప్పటికీ తమకు వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు వాపోయారు. ఇచ్చేది గొర్రె తోక అంత జీతం అది కూడా నెలల కొద్ది ఇవ్వకపోవడం వల్ల తాము బ్రతికేది ఎట్లా అని కార్మికులు వాపోతున్నారు. నెలల కొద్ది జీతం పెండింగ్లో ఉండడం వల్ల తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు మండలంలో మిగతా గ్రామపంచాయతీలో వేతనాలు ఇస్తున్నప్పటికీ తాటి కోలు గ్రామపంచాయతీలోని కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు . తాటి కోలు గ్రామపంచాయతీ లో 8 మంది కార్మికులకు9 లక్షల12 వేలు వేతనాలు రావాల్సి ఉందన్నారు. తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వేతనాలు ఇవ్వాలని పలుమార్లు అధికారులను కలిసినప్పటికీ తమను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్మికులు అటే తీసేసినట్లుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ఇస్తే ఇస్తాం... ఎంపీడీవో

ప్రభుత్వం నుండి నిధులు వచ్చిన వెంటనే చెల్లిస్తామని ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి తెలిపారు.

అధికారులు నిర్లక్ష్యం : సీఐటీయూ

దేవరకొండ మండలంలోని అనేక అనేక గ్రామపంచాయతీల లో కార్మికుల కు నెలల తరబడి పెండింగ్ వేతనాలు చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ఆరోపించారు. కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కార్మికులు ఎరుకల నాగరాజు, రేకలం మత్రయ ,ఏ కుల పుష్పలత, లక్ష్మి, కురుమేటి అంజయ్య, గడుసు బయ్యన్నడి పెంటల్ రావు తదితరులు పాల్గొన్నారు.





ప్రకృతి... పందిరి

రహదారి వెంట ఆకాశానికి పచ్చని పందిరి. వేసినట్లుగా ప్రకృతి పందిరి లా చూపరులను ఆకట్టుకుంటుంది. రోడ్డు వెంబడి ఉన్న పచ్చని చెట్లు గుబురుగా పెరిగి. పందిరిగా మారాయి. నార్కట్ పల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పక్కన ఉన్న సర్వీస్ రోడ్ లో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు బాగా. ఏపుగా పెరిగి పచ్చగా. పందిరి గా చెట్లు మైమరిపిస్తున్నాయి.

ఎండి సాదత్ అలి, నవ తెలంగాణ నార్కట్ పల్లి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

గ్రామాల్లో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి



- డీఎంహెచ్‌ఓ కోటాచలం

నవతెలంగాణ-అర్వపల్లి

గ్రామాల్లోని ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని డీఎంహెచ్‌ఓ కోటాచలం అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి అనంతరం వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ముందస్తు జాగ్రత్తలను వ్యాధి లక్షణాలను వివరించాలన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వయస్తే చర్యలను తీసుకుంటామన్నారు. ఆయన వెంట సిహెచ్‌ఓ చరణ్ నాయక్ వైద్య సిబ్బంది ఉన్నారు.

దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- పీఏసీఎస్ చైర్మెన్ నల్లజాల శ్రీనివాసరావు



నవతెలంగాణ-కోదాడరూరల్

వ్యవసాయ సహకార సంఘం ఇస్తున్న దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సంఘ సభ్యులకు దీర్ఘకాలిక ఋణాలు, గేదెలు, గొర్రెలు కొనుగోలు నిమిత్తం సుమారు రూ.20,0000 చెక్కును సంఘ అధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేసి మాట్లాడారు. గేదెలు గొర్రెలు పెంచుకొని అధిక ఆదాయం పొందుచు తీసుకున్న ఋణమును సక్రమంగా కట్టవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గుగులోతు చంధ్య, విజయ, గుగులోతు చిలకమ్మా, సంఘ కార్యదర్శి హుస్సేన్, సంఘ సభ్యులు బ్రహ్మం, వెంకటేశ్వరరావు, కొండయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలెక్కడుంటే.. సీపీఐ(ఎం) అక్కడే

- రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే.. సీపీఐ(ఎం) అక్కడే ఉండి ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత పదేండ్లలో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రశ్నిస్తే మేధావులు, జర్నలిస్టులు, నాయకులపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. తెలంగాణ ప్రాంతం సాయుధ పోరాటం చేసిన గడ్డ అని ఇక్కడ మత రాజకీయాలకు తావు ఉండదని హెచ్చరించారు. మహిళల రిజర్వేషన్ అమలు చేయాలని, నిర్ణయాధికారంలో మహిళలకు చోటు ఉండాలని ఆమె తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని కూడా బలోపేతం చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేసి రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా అందించాలన్నారు. కౌలు రైతులనూ ఆదుకోవాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా రేషన్ కార్డులు లేక ఎన్నో కుటుంబాలు సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి రూ.60 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయాలని అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. నిరుద్యోగుల కొరకు జాబ్ కేలండర్ విడుదల చేయాలని, 104 ఉద్యోగులకు, అంగన్వాడీలకు, పంచాయతీ కార్మికులకు వేతనాలు రెగ్యులర్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ప్రజలను చైతన్య పరచి ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. జూన్ 19, 20 తేదీలలో జరిగే సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని, పార్టీ శిక్షణా తరగతులతో ప్రజా సమస్యలపై చర్చలు జరిపి, రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని, ప్రతీ సమస్యపై పోరాటం చేస్తామని, ప్రజల కోసం పోరాడటమే తమ ఎజెండా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దేవాలయ భూములతోనే దేవాలయాల అభివృద్ధి



నవతెలంగాణ-చిలుకూరు

దేవాలయ భూముల ఆదాయంతోనే దేవాలయాలలో ధూప దీప నైవేధ్యం కొనసాగుతున్నదని దేవదాయ శాఖ ఇన్చార్జి మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కోదండ రామా స్వామి దేవాలయ భూముల కవుల వేలం పాటలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ దేవాలయాలలో నాటి నుండి నేటి వరకు దేవాలయాలలో ధూప దీప నైవేద్యాలు జరుగుతున్నాయంటే ఆ దేవాలయాలకున్న భూముల వల్లనే అన్నారు. అనంతరం నిర్వహించిన వేలంపాటలో సర్వే నెంబర్ 689. 10 10. 10 14 రెండు ఎకరాల 16 గుంటల భూమిని కాసాని రామస్వామి 49 వేలకు వేలంపాటలో పాడు కోవడం జరిగినది. సర్వే నెంబర్ 1016. 1156 మూడు ఎకరాల 16 గుంటల భూమిని బొంత శివాజీ 1, 25 వేలకు వేలంపాట ద్వారా పాడుకోవడం జరిగినది. సర్వే నెంబర్ 11 57. 13 48. 1349 19 ఎకరాల 21 భూమిని ఆరే రామారావు నాలుగు లక్షల 5000 రూపాయలకు వేలంపాట ద్వారా వాడుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవదాయ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్ పరిశీలకులు ఈ రమేష్ దేవాలయ కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి అచ్చిరెడ్డి వైస్ చైర్మన్ సాగి గణేష్ గ్రామ పెద్దల సమక్షంలో జరిగినది.



సహకార బ్యాంకుల సేవలను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సహకార బ్యాంకుల ద్వారా రైతులతో వివిధ వర్గాల వారికి అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి అని మేళ్లచెర్వు సహకర కేంద్ర బ్యాంక్ మేనేజర్ షేక్ మహిమూద్ అన్నారు. మంగళవారం చింతలపాలెం మండల పరిధిలోని దొండపాడు, వజినేపల్లి, బుగ్గమాధారం గ్రామాలలో సహకార బ్యాంకు మేళ్లచెర్వు శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. బ్యాంక్ ద్వారా వ్యవసాయ అనుబంధ రుణాలతో పాటు గోల్డ్‌లోన్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు లాకర్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా బిజినెస్ లోన్ గ్రామీణ గృహరుణాలు, రైతు పిల్లలు విదేశాలలో విద్యను అభ్యసించేందుకు వేగంగా రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సహకార బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ఉమ్మడి మేళ్లచెర్వు మండల ప్రజలు ఉపయోగించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అబ్దుల్ రఫీ, యఫ్ఎల్‌సీ కోఆర్డినేటర్ సతీష్, ఎ. క్రాంతి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై

అవగాహన కలిగి ఉండాలి

- మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య



నవతెలంగాణ-సూర్యాపేట

పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై మహిళలకు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు మంగళవారం స్థానిక మాంగళ్య షాపింగ్ మాల్‌లో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మాల్ నందు పనిచేస్తున్న మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టం ప్రాముఖ్యత గురించి ఆమె వివరించారు. పదిమందికి మించి పనిచేస్తున్న ప్రతి ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిన అంతర్గత పిర్యాదుల కమిటీ (ఐసిసి) ఏర్పాటు గురుంచి స్థానిక పిర్యాదుల కమిటీ(ఎల్‌సీసి)ల అవశ్యకతతో పాటు వాటి పరిధి గురించి తెలిపారు. అదేవిదంగా ఆ కమిటీల పనితీరు గురించి ఆమె వివరించారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాంగళ్య షాపింగ్ మాల్ మేనేజర్ రవి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని, షాపింగ్ మాల్ మేనేజర్ సౌరాబ్, షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.



సహకార బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-చింతలపాలెం

సహకార బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని మేళ్లచెర్వు సహకార కేంద్రబ్యాంక్ మేనేజర్ షేక్ మహిమూద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మండల పరిధిలోని దొండపాడు, వజి నేపల్లి, బుగ్గమధారం గ్రామాలలో సహకార బ్యాంకు మేల్లచెర్వు శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారన్నారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులతో వివిధ వర్గాల వారికి అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, బ్యాంక్ ద్వారా వ్యవసాయ అనుబంధ రుణాలతో పాటు గోల్డ్ లోన్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, లాకర్ సదుపాయం కలిపిస్తునట్లు ఆయన తెలిపారు. అదే విధంగా బిజినెస్‌లోన్స్, గ్రామీణ గృహ రుణాలు, రైతు పిల్లలు విదేశాలలో విద్యను అభ్యసించేదుకు వేగంగా రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సహకార బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ఉమ్మడి మేలచేర్వు మండల ప్రజలు ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అబ్దుల్ రఫీ, ఫీల్డ్ కోఆర్డినేటర్ సతీష్, ఎ.క్రాంతి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



రేపు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

నవతెలంగాణ-తుంగతుర్తి

రేపు (జూన్ 20న) జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి సముద్రాల సూరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లకు నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడారు. 1నుండీ 19 సంవత్సరాలలోపు పిల్లలు శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలను విద్యార్థులకు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రదేశం పరిశుభ్రంగా ఉంచి త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. నులిపురుగుల వలన శరీరంలో రక్తహీనత, అలసట, పిల్లల పెరుగుదల లేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎస్ సైదమ్మ, జానకమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, నరసింహా చారి, విజయ్ కుమార్, భూమిక, మౌనిక, సరిత ఏఎన్ఎంలు రజిత, స్వాతి, భారతి, శైలజ, జయమ్మ, రూప, కమల, నాగమణి, ఆఫ్రీన్, మని, ఉమ వివిధ గ్రామాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు హుజూర్‌నగర్, కోదాడల్లో మంత్రి ఉత్తమ్ పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

హుజూరునగర్ శాసనసభ్యులు, రాష్ట్ర పౌరసరపాల, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేడు హుజూరు నగర్, కోదాడ నియోజకవర్గాలలో పర్యటించి పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మంగళవారం మంత్రి పర్యటన వివరాలను ఒక ప్రకటనలో విడుదల చేశారు. బుధవారం హుజూర్ నగర్ నియోజకర్గంలోనీ ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద రూ.40 కోట్లతో నూతన ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్నారు అదేవిధంగా చింతలపాలెం మండలంలోని దొండపాడులో రూ.20 కోట్లతో దొండపాడు జాతీయ రహదారి-9 కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంఖుస్థాపనతో పాటు దొండపాడులో నూతనంగా ప్రతిపాదన చేసిన రెండవ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పై రైతులతో చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. హుజూర్‌నగర్ మండలం లింగగిరిలో 20 కోట్లతో హుజూర్ నగర్ - యాతవాకిళ్ళ కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు, నేరేడు చర్ల మండలం చిల్లేపల్లి లో రూ.20 కోట్లతో చిల్లేపల్లి-సోమారం కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా కోదాడ నియోజక వర్గ పరిధిలోని చిలుకూరు మండలంలో రూ.16కోట్లతో చిలుకూరు-జెర్రిపోతులగూడెం కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు, గణపవరంలో రూ.10 కోట్లతో గరిడేపల్లి మండలం కీతవారిగూడెం-మునగాల కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంఖుస్థాపన చేయనున్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర గ్రామంలోని సుందరయ్య కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తమ్మర గ్రామానికి చెందిన మొగిలి వెంకన్న తన కుటుంబ సభ్యులతో సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చలరేగడంతో పూరి గుడిసె మొత్తం బూడిదయింది. ఇంట్లో ఉన్న సామాన్లు, ఇటీవల గొర్రెలు అమ్మగా వచ్చిన 4 లక్షల రూపాయలు, టీవీ, మూడు తులాల బంగారం, రెండు బీరువాలు దగ్ధమైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఇంట్లో నిండుగా రెండు గ్యాస్ సిలిండర్లు ఉండడంతో అంత భయపడ్డారు. ఆ ఇంటికి అనుకునే అంగన్వాడీ కేంద్రం కూడా ఉండడంతో పెను ప్రమాదం తప్పింది అని స్థానికులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ స్పందించి వారికి న్యాయం చేస్తానని తెలిపారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం

- 'నీట్' లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి
- పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలు, దీనిపై దేశ ప్రధాని మోదీ స్పందించక పోవడాన్ని నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అరవై ఫీట్ల రోడ్డులో దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ మాట్లాడుతూ.. బిహార్‌లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై వారు మండి పడ్డారు. నిట్ పరీక్ష ఫలితాలలో గతంలో ఎప్పుడూ లేని విధంగా 67 మందికి మొదటి ర్యాంకు ఎలా వచ్చాయని, 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తోందన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులు 720 మార్కులు సాధించడం చూస్తే బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతోందన్నారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాలరోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మెన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ నిర్వహణలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని మరియు కోచింగ్ సెంటర్ల పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లీకేజీలకు పాల్పడుతున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సురం విజయ్ రెడ్డి, బయ్య గణేష్, నిఖిల్, సిద్ధార్థ్, వంశి, క్రిష్ణ, సాయి కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

వానాకాలంలో వరి పంటలో మెళకువలపై అవగాహన



నవతెలంగాణ-పెన్‌పహాడ్

వానాకాలంలో వరి పంటలో తీసుకోవాల్సిన మెలకువలపై మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డాక్టర్ ఎల్ కృష్ణ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ కుమార్ మొక్కజొన్న పంటలో మెలకువలు గురించి వివరించగా, అదేవిధంగా ఆర్గానిక్ వరి వ్యవసాయంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఐసిఏఆర్ అవార్డు గ్రహీత రైతు లావణ్య వారి యొక్క అనుభవాలను తెలియజేశారు. అనంతరం సంగారెడ్డి జిల్లాకు చెందిన జనార్ధన్ అనే రైతు వరిసాగులో తమ అనుభవాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, శాస్త్రవేత్తల యొక్క సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి కృష్ణసందీప్, క్లస్టర్ ఏఈఓ డి సంధ్య సూర్యపేట డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు యర్రంశెట్టి మురళి, ధరావత్ నగేష్, రంగినేని శంకరయ్య, రమేష్, భూక్య లాలు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో గతేడాది నిర్మించి ప్రారంభించబడిన శ్రీ సీతారామచంద్ర దుర్గా మహేశ్వర దేవాలయం నిర్మాణం జరిగి మొదటి వార్షికోత్సవ వేడుకలు వేద పండితులు ఇరువంటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణకర్త సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు, యజ్ఞం, హెూమగుండం, శ్రీ సీతారామ కళ్యాణం, శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ వార్షికోత్సవ సందర్భంగా గ్రామస్థుల ఇళ్లకు బంధువుల రాకతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తమండలి, భజనబృందం, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ మిత్ర కేంద్రాలను సందర్శించిన నాబార్డు డీడీఎం



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంతో పాటు మండలంలోని మాచారం గ్రామాలలో ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర కేంద్రాలను ఏపీజీవిబి ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ జగదీష్ ఆధ్వర్యంలో నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బ్యాంక్ మిత్ర కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఎలిషా, బ్యాంకు మిత్రలు ఒగ్గు సుధ, నకేరకంటి రజిత, బ్యాంకు ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
11
యాదాద్రి భువనగిరి
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



కారోబార్ బిల్ కలక్టర్ మరియు సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలని పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వడ్డ బోయిన వెంకటేష్ మాట్లాడుతూ గత 5 నెలల నుండి పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలి అని డిమాండ్ చేసారు జీవో 51 ను రద్దు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుదుల లింగా స్వామి, జిల్లా ఉప అధ్యక్షులు బొపతి బాల చందర్, కట్కూరి స్వామి, దేవుళ్ళ స్వామి, పి స్వామిలు పాల్గొన్నారు.

పూర్ణగిరిలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని నమాత్‌పెల్లి గ్రామంలో మంగళవారం స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఉదయం 5 గంటలకు గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, నరసింహ ఉపాసనకులు, బత్తిని రాములు స్వామి, ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తాలూకాగా పేరొందిన ఆలేరు.. అభివృద్ధిలో వెనుకబాటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఒకప్పుడు తాలూకాగా, ఆలేరు నియోజకవర్గం కేంద్రం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రత్యేక స్థానం ఉంది. సినీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసి అఖండ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసి, తాలూకా వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేయడంతో , అభివృద్ధికి దూరమైందని ఆలేరు పట్టణ పుర ప్రముఖులు చెబుతుంటారు. తాలూకాగా ఉన్నప్పుడు నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తి వ్యక్తిగత పనులపై ఆలేరుకు వచ్చి వెళ్లేవారు. ప్రజలు రాకతో వివిధ వ్యాపార వృత్తుల వారు ఎలాంటి చీకు చింతా లేకుండా వ్యాపారాలు నిర్వహించేవారు. ఆలేరు నిత్యం వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సందర్శనతో రద్దీగా ఉండేది. ఒకప్పుడు భువనగిరి జనగామ కంటే గొప్పగా వెలుగు వెలిగిన ఆలేరు ప్రాంతం నేడు పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో వెనకబాటుకు గురైంది. సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. పరి శ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి అవకాశాలు లేవు. ఉపాధి కొరకు నిత్యం హైదరాబాద్ ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లి వస్తుంటారు ఇక్కడ యువత. పేరుగుతున్న ధరలకు అనుగుణంగా, రాబడి లేకపోవడంతో చలి చాలని వేతనాలతో కాలం ఎల్లదీస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో గత 30 సంవత్సరాల నుండి 100 పడకల ఆసుపత్రి కోరుతూ ఆలేరు పరిసర మండలాల ప్రజలు , వామపక్ష పార్టీలు పలు సందర్భాలలో నిరసిస్తూ గత ప్రభుత్వాలను కోరారు. మెరుగైన వైద్య సదుపాయం వరకు 100 పడకల ఆసుపత్రిని నిర్మించి, అన్ని రకాల సంబంధిత వైద్యులను ఏర్పాటు చేసి , ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ప్రభుత్వానికి, వైద్య ఆరోగ్య శాఖ ఎంతైనా ఉంది. మున్సిపాలిటీగా ఏర్పడినట్టే గాని ప్రజలకు ప్రయోజనం మాత్రం శూన్యంగా మారింది. పన్నుల మీదున్న శ్రద్ధ ప్రజల మీద లేదని ప్రజలు వాపోతున్నారు. పన్నులు కట్టలేకపోతున్నాం బాబోయ్ అని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కూలీలకు మహాత్మా గాంధీ ఉపాధి పనులు నిలిపివేశారు. మురికి కాలువలతో దోమల సంతతి పెరగడం, మరో వైపు కోతుల స్వైర విహారం బాధలు ప్రజలకి తప్పడం లేదు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన ప్రభుత్వం కార్యాలయాలు పాలకులు అధికారికంగా ఇతర ప్రాంతానికి తరలించారు. నియోజకవర్గం కేంద్రంలో ఉండాల్సిన కార్యాలయాలు ఇతర చోట్లకు



తరలించవద్దని, ఆలేరు పట్టణంలో అన్ని ఇతర కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆలేరు పట్టణంలోని చరిత్ర కలిగిన శ్రీ గోదాదేవి లక్ష్మీదేవి సహిత రంగనాయక ఆలయం, శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, చాముండేశ్వరాలయాలకి, సాయి గూడెం శ్రీ రామాలయం ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి పనులు చేపట్టించాల్సి చేపట్టాల్సి ఉంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. నీటి సమస్య తలెత్తకుండా పేదవాగుపై ఓపెన్ చెక్ డ్యాములు నిర్మించి నిరంతరం నీళ్లు ఉండేలా పనులు చేపట్టాల్సి ఉంది. ధాన్యాగారంగా పేరు పొందిన మహాలక్ష్మి రైస్ మిల్ మూతపడడంతో కార్మికులకు ఉపాధి అవకాశాలు కరువయ్యాయి.

వీధినపడ్డ కార్మికులు..

మహాలక్ష్మి రైస్‌మిల్ మూతపడడంతో వందలాది కార్మికులు వీధినపడ్డారు. రైతుల సౌకర్యార్థం, మరిన్ని రైస్ మిల్లులు ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంది. రియల్ ఎస్టేట్ కారణంగా రైతులంతా తమ వ్యక్తిగత సమస్యల కారణంగా భూముల అమ్ముకోవడంతో వెంచర్లు కుప్పలు తెప్పలుగా వెలిశాయి. వ్యవసాయ భూములన్ని వెంచర్లుగా మారాయి. భూముల అమ్ముకున్న రైతుల కూలీలుగా మారారు. చేనేత కార్మికులు, పవర్లూమ్ కార్మికుల ఉపాధి సన్నగిల్లింది. ఆలేరు పట్టణంలో పెద్ద సంఖ్యలో నేతా కార్మికులు ఉన్నారు. వారికి సరైన ఉపాధి కల్పించాల్సి ఉంది. జనగామ భువనగిరి పట్టణాలు ఆలేరు కు అతి సమీపంలో ఉండడంతో వ్యాపార పరంగా పూర్తిగా వెనుకబాటు గురైంది. అవసరం ఉన్న పట్టణ ప్రజలు భువనగిరి జనగామ వెళ్లి సామాగ్రిని కొనుగోలు వస్తున్న పరిస్థితి. టీవీ ఛానళ్ల రాకతో ఆలేరు పట్టణంలో ఉన్న సినిమా థియేటర్లు లక్ష్మి టాకీస్, కెఆర్ టాకీస్, అశోక్ థియేటర్, రెండు షోలు మాత్రమే నడిచేది, రాఘవేంద్ర మినీ థియేటర్ మూతపడ్డాయి. సినిమా చూడాల్సి వస్తే హైదరాబాద్, భువనగిరి, జనగాం వెళ్లాల్సిందే. ఇది నేటి ఆలేరు దీనస్థితి, పేరుకు మాత్రం గొప్పగా నియోజకవర్గ కేంద్రం.

శ్రీ కనకదుర్గ ఆలయం ముందు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది

దాదాపు ఐదు సంవత్సరాల నుండి నిలిచిపోయిన రైల్వే గేట్ అండర్పాస్ పనులు తిరిగి పునర్ ప్రారంభమయ్యాయి. ఇల్లు కోల్పోయిన బాధితులకు కొంతమందికి నష్టపరిహారం అందాల్సి ఉంది. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని టీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా పని చేసిన మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హామీ నెరవేరలేదు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ అమలు చేయాల్సి ఉంది.



మరమ్మతులకు నోచుకోని కాలువలు

- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాలువ తెగిపోయి సంవత్సరం గడుస్తున్నా.. అధికారులు ఎలాంటి మరమ్మతులు చేపట్టకుండా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షామీర్పేట నుండి మాచన్ పల్లి కత్వ నుండి కాల్వ ద్వారా ఈదుల చెరువులోకి రావడం జరుగుతుంది. మాచన్ పల్లి నుండి వచ్చే కాలువ తెగిపోయి సంవత్సరం అవుతోంది. గతంలో అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అయినా ప్రభుత్వ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్ల చెరువులోకి నీళ్లు రాక గ్రౌండ్ వాటర్ సాగునీరు లేక మత్స్య కారులు ఉపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్నారని, సుమారుగా 100 మంది మత్స్య కారులు ఉన్నారని అదేవిధంగా రైతు కుటుంబాలు 100 కుటుంబాకు ఉంటాయని రోడ్డు మీద పడ్డారని సుమారు 450 ఎకరాల భూమి బీడుగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మారినా సాగునీరు కాలువలకు సమస్యలు పరిష్కారం కాలేదని ఇప్పటికైనా తెగిపోయిన కాల్వకు బడ్జెట్ కేటాయించి మరమ్మతులు చేపట్టి కాలువలు బాగు చేయాలని డిమాండ్ చేశారు. మరమ్మతులు చేపట్టని యెడల రైతులను ప్రజలను సమీకరించి ఇరిగేషన్ ఆఫీస్ ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం ,గ్రామ శాఖ కార్యదర్శి ముద్దం మధు, దేశెట్టి సత్యనారాయణ, బండ సత్యనారాయణ రైతులు ప్యారారం, మల్లేష్, మంద రాజు, మచ్చ కృష్ణ, బండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



గిరిప్రదక్షిణతో నా జన్మ ధన్యమైంది

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం యాదగిరిగుట్టలో మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వాతి నక్షత్రం సందర్భంగా సుమారు 10 వేల మందితో సామూహిక గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. జై బోలో లక్ష్మీనరసింహస్వామి అంటూ, భజనలు చేస్తూ, యధా ఋషి వద్ద నమస్కరించి గిరి ప్రదక్షిణ ముందుకు సాగింది విగ్రహం వద్ద నమస్కరించి ఈ గిరిప్రదక్షిణ కొనసాగించారు. గిరి ప్రదక్షిణ అనంతరం మెట్ల మార్గంలో కొండపైకి చేరుకుని సర్వదర్శనం క్యూలైన్లో ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మోటకొండూర్



మండలంలోని మోటకొండూర్ గ్రామనికి చెందిన దేవరకొండ రమేష్ ఇటీవల మరణించగా.. మంగళవారం వారి కుటుంబాన్ని పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిస్తూ వారికీ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తండ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి అలేటి నాగరాజు, బూత్ ఉపాధ్యక్షులు రేగు ఉపేందర్, దేవరకొండ శివశంకర్ పాల్గొన్నారు.

లక్ష్మణ్‌కు ఉత్తమ అసిస్టెంట్ గవర్నర్ అవార్డు

నవతెలంగాణ-భువనగిరి



గత రెండు రోజుల నుండి భద్రాచలంలో శంకరాభరణం పేరిట జరిగిన రోటరీ క్లబ్ అవార్డు ఫంక్షన్‌లో రోటరీ క్లబ్ భువనగిరి అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్ సేవలను గుర్తించి రోటరీ క్లబ్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ భూషిరెడ్డి శంకర్ రెడ్డి, ఆయనను శాలువాతో సత్కరించి బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్‌గా మొదటి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి మొదటి బెస్ట్ అవార్డును ప్రదానం చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా పేద ప్రజలకు మరిన్ని ఉచిత సేవలు చేయాలని ఆయన సూచించారు. అలాగే రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న చెన్న లక్ష్మణ్ మాట్లాడుతూ నేను పేద ప్రజలకు, రోటరీ క్లబ్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి అవార్డును ఇచ్చి నందుకు రాష్ట్ర గవర్నర్‌కు అలాగే తనకు అవార్డు రావడానికి కారణమైన రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా అందరి సహకారం తో మున్ముందు పేద ప్రజలకు నా వంతు సహాయం చేస్తానని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లయినా.. దళితులపై వివక్షే

- మోడీ ప్రభుత్వంలో ఎస్సీలపై దాడులు పెరిగాయి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అవుతున్నా సమాజంలో దళితులపై ఇంకా వివక్ష కొనసాగుతోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు అన్నారు. యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు మొదటి రోజు ఆయన ప్రారంభించి మాట్లాడారు. దళితులపై వివక్ష పోవాలంటే లాల్ నీల్ ఒక్కటే మార్గమని ఆ ధైర్యాన్ని ఇచ్చేది మార్క్సిజం అంబేద్కర్ సిద్ధాంతం ఒకటేనని అన్నారు. మూడు రోజులు సాగే ఈ శిక్షణ తరగతులు దళిత సమాజం మార్పు కోసం దోహదపడతాయని ఆశించారు. ఈ రోజుల్లో కూడా ఇంకా వివక్ష కొనసాగుతుందని ఆ వివక్షపూరిత సమాజాన్ని మార్చడంలో దళిత హక్కుల పోరాట సమితి కార్యకర్తలు కంకణబద్ధులై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వంలో అనేక రాష్ట్రాలలో ఎస్సీలపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని మతోన్మాద సంఘ పరివారశక్తులను ఎదుర్కోవడంలో అంబేద్కర్ మార్క్స్ సిద్ధాంతం జోడించి ఉద్యమాలు నడపాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ఉద్యమంలో కమ్యూనిస్టులు దళితులు భాగస్వామ్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, డి హెచ్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు కె ఏసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి, బోలగానీ సత్యనారాయణ, ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏషాల అశోక్, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్ , కొల్లూరు రాజయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, యాదగిరిగుట్ట సిపిఐ మండల కార్యదర్శి కళ్ళెపెల్లి మహేందర్, బొమ్మలరామారం మండల సెక్రెటరీ అనేమైన వెంకటేశం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీధర్, వడ్లకొండ భారతమ్మ ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు మునుకుంట్ల నరసమ్మ ఆరే పుష్ప, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఎంజాయ్ హేమలత డిహెచ్పిఎస్ యాదగిరిగుట్ట మండల కార్యదర్శి మద్దూరి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలు సీజ్



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణ కేంద్రంలోని గౌతమ్ మోడల్ హైస్కూల్లో అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠ్య పుస్తకాలను సీజ్ చేయించామని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎన్ఎస్‌యుఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో తనిఖీలు చేయగా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల యాజమాన్యం పాఠ్యపుస్తకాలను ఇతర స్టేషనరీ సామాగ్రిని స్కూల్ ఆవరణలోనే అమ్ముతున్నారని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టికి ఫోన్ ద్వారా తెలుపగా మండల ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి హుటా హుటిన పాఠశాలకు చేరుకొని అక్రమంగా అమ్ముతున్న పాఠశాలలోని గదిని సీజ్ చేశారని అన్నారు. జిల్లాలో విద్యా వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్న జిల్లా విద్యాశాఖ పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వారి ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేస్తున్నారనిన్నారు. నిబంధనలను ఖాతరు చేయకుండా పాఠశాలలను నడుపుతున్నారని అన్నారు. గుర్తింపు లేని పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్లు పొందుతున్నాయని అన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలల పైన విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. జిల్లాలో ఇష్టారాజ్యంగా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు వ్యవహరిస్తే ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి మహేందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగా చందు జిల్లా కార్యదర్శి పాండాల శరత్, పట్టణ ఉపాధ్యక్షులు కార్తీక్ ఎండి అసద్, అబ్దుల్, కౌశిక్, సద్దాం, జలీల్, ఫిరోజ్, ప్రసాద్ తేజ పాల్గొన్నారు.

తక్షణమే కులగణన చేపట్టాలి

- జనాభా దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్లు పొందుపరచాలి
- భువనగిరి బీఎల్ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే కుల జనగణన చేపట్టాలని, చేపట్టకుండా పాత ముస పద్ధతిలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ గానీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంగానీ బీసీ రిజర్వేషన్లను వారి ఇష్టానుసారం ప్రకటిస్తే సహించేది లేదని, బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పొందుపరచాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు బీసీపీ రాష్ట్ర కార్యదర్శి కే. పర్వతాలు, ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని పెన్షనర్స్ మీటింగ్ హాల్లో జరిగిన 20 బీసీ సంఘాలతో కూడిన 30 మంది ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మీటింగ్ అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాన్ని సామూహికంగా వెళ్లి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి 10 సంవత్సరాలకు నిర్వహించే జనగణన స్థానంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా కుల జన గణనను చేపట్టి సుదీర్ఘకాలం నుండి అన్యాయం జరుగుతున్న బీసీ ప్రజలకు చట్టసభల్లో రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం కేటాయించడం, తెలంగాణ రాష్ట్రంలో కూడా సగానికంటే ఎక్కువ ఉన్న బీసీ ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ నిర్ణయించిన 42 శాతాన్ని అంగీకరించేది లేదన్నారు. సగానికంటే ఎక్కువ బీసీ జనాభా ఉన్న తర్వాత ఏ విధంగా అశాస్త్రీయంగా చేస్తారని వారు ప్రశ్నించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అధ్యక్షత వహించగా, ఇందులో బీసీ వివిధ సంఘాలకు చెందిన పల్లగొరల మోడీ రాందేవ్ యాదవ్, ఎర్ర జాన్సన్ మాదిగ, సీసా శ్రీనివాస్ గౌడ్, కొడారి వెంకటేష్ యాదవ్, గుంటోజు వెంకటాచారి, వరికుప్పల కృష్ణయ్య వడ్డెర, మరిపెళ్లి శ్రీనివాస్ రజక, కప్పల రాకేష్ గౌడ్, నాగిళ్ల యాదయ్య, పూస శ్రీనివాస్ గంగపుత్ర, ఆరూరి సత్తయ్య ప్రజాపతి, పాల్గొన్నారు.



భువనగిరి కోటను సందర్శించిన ఐఏఎస్ అధికారులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఏడుగురు అసిస్టెంట్ కలెక్టర్‌లు కుమారి ఎస్.ఉమా హారతి, ఆజ్మీరా సంకేత్ కుమార్, కుమారి గరిమా నరుల, అభిజ్ఞాన్ మాలవీయ, అజయ్ యాదవ్, మృణాల్ శ్రేష్ఠ, ఐఐఎస్ఎస్‌డి మనోజ్ (ఐఏఎస్-2023 బ్యాచ్) తెలంగాణ దర్శనిలో భాగంగా మంగళవారం జిల్లాలోని భువనగిరి కోటను సందర్శించి విశేషాలను తెలుసుకున్నారు. అనంతరం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి కొలనుపాకలోని జైన దేవాలయం, సోమేశ్వరాలయం సందర్శించారు. వారి వెంట స్టేట్ నోడల్ అధికారి పెద్దబోయిన శ్రీనివాస్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి.సురేష్, ఆలేరు తహశీలుదారు శ్రీనివాస్, టూరిజం డిపార్టుమెంటు గైడ్ వినోద్ వెంట ఉన్నారు.

ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

- డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్

నవతెలంగాణ-బొమ్మలరామరం



గతంలో పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైనాయని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని మర్యాల గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడారు. పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర యువతను ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలో తప్పుడు వాగ్దానాలు చేసి యువతను మోసం చేశారని, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు అనే హామీని విస్మరించి పరిపాలన సాగించారని బీఆర్ఎస్ ప్రభుత్వానికి యువత తగిన గుణపాఠం చెప్పారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పరిపాలన గడుస్తున్న ఇప్పటివరకు ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేయలేదని అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇచ్చిన మాటను మరిచిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం యువత పట్ల చిన్నచూపు చూస్తుందని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో డిగ్రీలు పూర్తి చేసి యువత ఉపాధి అవకాశాలు లేక సొంత గ్రామాల్లోనే ఉంటూ సమయం వృధా చేస్తున్నారని ప్రభుత్వం నుండి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కానీ ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల యువతకు ఎటువైపు వెళ్ళాలో తేల్చుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. వీరితోపాటు సర్వేలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేఖల శ్రీశైలం, మమత, అఖిల, పప్పి, సరిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం

- మోంటెస్సోరి విద్యాసంస్థల చైర్మెన్ జోష్ నిడమతుండం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అందుకు తరగతి గది చదువుతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని మోంటెస్సోరి విద్యాసంస్థల చైర్మన్ జోష్ నిడమతుండం అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణం రాంనగర్‌లో గల మోంటెస్సోరి పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల మీటింగు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య అవసరమని అందుకు తరగతి గదిలో గురువులు నేర్పే విద్యతో పాటు తల్లిదండ్రులు కూడా వారి చదువు పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నిత్య జీవితం వేగంగా సాగుతుందని కొందరు తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించలేక పోతున్నారని ఆ అలవాటు మార్చుకోవాలని కోరారు. 2024-25 నూతన విద్యా సంవత్సరం లో మరింత మెరుగైన విద్యను అందించేదుకు మోంటెస్సోరి విద్యాసంస్థలు సిద్ధమాయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోంటెస్సోరి విద్యాసంస్థల డైరెక్టర్ భాగ్యరాజ్ లక్ష్మి, భాను శ్రీ ప్రిన్సిపాల్ బీవీ సునంద విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27 వార్డులో అరుదైన జాతి పాము



సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని 27వ వార్డులోని శ్రీరాందాస్ కృష్ణ నివాసంలో ఈ అరుదైన పాము మూడు రోజుల నుండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ క్రమంలో విషయాన్ని వార్డు ప్రజలు కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన కౌన్సిలర్ కుమారుడు శబరి వెంటనే ఫోన్‌లో డీఎఫ్‌ఓతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు స్నేక్‌స్నాచర్ సంప్రదించాలని శబరికి సూచించారు. వెంటనే ఆయన స్వంతంగా ఖర్చులు పెట్టుకొని ఖమ్మం నుండి స్నేక్ స్నాచర్ గోపిని సూర్యాపేటకు రప్పించారు. మంగళవారం పట్టణానికి చేరుకున్న గోపి శబరి సహకారంతో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు పామును పట్టుకోవడానికి శ్రమించి ఎట్టకేలకుపట్టుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కుమారుడు శబరి మాట్లాడుతూ పాములను ఎవరూ చంపకుండా సంబంధిత అధికారులకు తెలియజేస్తే స్నేక్ సొసైటీ వారిని పిలిపించి పట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్‌కు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్నేక్ స్నాచర్ గోపి మాట్లాడుతూ ఇది వైట్ లెజెండ్ స్నేక్ అని తెలిపారు.

ప్రహరీగోడ నిర్మించాలని వినతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని మంగళవారం గుండ్రంపల్లి మజీద్ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండ్రంపల్లి ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే వేముల వీరేశం సానుకూలంగా స్పందించి మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి హామీ ఇచ్చారని చెప్పారు. రంజాన్, బక్రీద్ పండుగలకు నమాజు చేయడానికి గుండ్రంపల్లి తో పాటు చుట్టుపక్క గ్రామాల ముస్లిం సోదరులు సుమారు 300 మంది హాజరవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్, ఉస్మాన్, గాలిఫ్ ఖాన్, సమీర్, అన్వర్, గుండ్రంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, దుబ్బ కుమార్, రాచకొండ శ్రీనివాస్, బుడిగ బాలరాజు, బండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షించబడాలంటే ...

గ్రామస్తులంతా ఐక్యం కావాలి

- నాణ్యమైన విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షించబడాలంటే ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులంతా ఐక్యం కావాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు మంగళవారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాం అందజేశారు అనంతరం బిజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభమైన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు నాడు విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమైన నెలరోజుల గాని పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన పరిస్థితి ఉండేది అన్నారు కానీ నేడు పాఠశాలల ప్రారంభం నాటి నుండి పుస్తకాలు యూనిఫామ్ అందజేస్తున్నట్లు చెప్పారు. గ్రామస్తులు అంతా ఐక్యంగా ఉండి ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల ఒత్తిడి అన్న విషయం ప్రైవేటు సర్వేలతో తేటతెల్లమైందన్నారు. నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించడం ప్రభుత్వ విద్యాసంస్థల ప్రత్యేకత అన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామస్తులంతా ఏకమై కమిటీలను ఏర్పాటు చేసుకొని తమ గ్రామాలలోకి ప్రవేటు విద్యాసంస్థల బస్సులను రాకుండా తీర్మానం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పాఠశాలలో 90 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 200 లక్ష్యంగా చేసుకొని ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి తన సొంత నిధుల నుండి ఐదు లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులకు బి జి ఆర్ ఫౌండేషన్ అండ ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం. నాగయ్య, పిఏసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, నాయకులు నకిరేకంటి ఏసు పాదం, లింగాల వెంకన్న, దాసరి వీరార్జున్రెడ్డి, పన్నాల రాఘవరెడ్డి, గాధగోని కొండయ్య, సామ రవీందర్ రెడ్డి, గుత్తా మాధవరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన టీపీఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ నాయకులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్లోని ఆయన కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలిశారు. ఈసందర్భంగా టిపిఎస్ఎఫ్ జిల్లా కమిటీ నాయకులు పంచాయతీ కార్యదర్శుల పలు సమస్యలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై అవగాహన ఉందని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లుటిపిఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ఎఫ్ స్టేట్ కమిటీ కోశాధికారి శశిధర్ గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్షులు మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, ట్రెజరర్ నరేష్, జాయింట్ సెక్రటరీ వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు శైలజ,నల్గొండ జిల్లా డివిజనల్ అధ్యక్షులు రామకృష్ణ, జైహిందర్ నాయక్,వాసుదేవరెడ్డి, రమేష్ గౌడ్, రమేష్, నవీన్, వెంకటేష్, నగేష్, రవి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చండూరు ఎంపీపీగా అవ్వారి గీత

నవతెలంగాణ-చండూరు



చండూరు ఎంపీపీగా గట్టుప్పల్ కు చెందిన ఎంపిటిసి సభ్యురాలు అవ్వారి గీతాశ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆర్డీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. 5 గురు బీఆర్ఎస్ ఎంపీటీసీలు హాజరయ్యారు. అవ్వారి గీతను ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎంపీటీసీలు పెందోట వెంకటమ్మ, మాజీ ఎంపీపీ పల్లె కళ్యాణి తో పాటు మరో ముగ్గురు కాంగ్రెస్ ఎంపీటీసీలు సమావేశానికి గైరాజరయ్యారు. ఎంపీపీ ఎన్నిక సమావేశం గతంలోనూ నిర్వహించినప్పటికీ కోరం లేక వాయిదా పడింది. ఈసారి కోరంతో సంబంధం లేకుండా వచ్చిన సభ్యులలోనే మెజారిటీ ఆధారంగా ఎంపీపీ ఎంపికను చేపట్టారు. వైస్ ఎంపీపీ గా ఉన్న అవ్వారి గీతా శ్రీనివాస్ ఇన్చార్జి ఎంపీపీగా ఉంటూ ఇపుడు పూర్తి స్థాయి ఎంపీపీ బాధ్యతలు చేపట్టారు. త్వరలో వైస్ ఎంపీపీ కి రాజీనామా చేయనట్లు ఆమె పేర్కొన్నారు.

యోగా దినాన్ని జయప్రదం చేద్దాం



నవతెలంగాణ-చండూరు

జూన్ 21వ తేదీ ఉదయాన్నే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవాలని బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పడితే అది అభివృద్ధి జరిగినట్టు కాదు. మన జేబులు గుల్ల అవుతున్నట్టు కాబట్టి హాస్పిటల్ కు పోవడం తగ్గించి యోగా చేయడం అలవాటు చేసుకుంటే మంచిదని, యోగా అనేది మానవ శరీర సౌష్టవాన్ని దృఢంగా ఉంచుతూ మానసిక ఆందోళన దూరం చేస్తూ ఎటువంటి రుగ్మతలకు తావు లేకుండా జీవితాన్ని సాఫీగా సాగడంలో ఎంతో తోడ్పాటును ఇస్తుంది. మానవ శరీరానికి మెదడు ఎంతో ఉపయోగకరమైంది అన్నారు. ఈ మెదడు మానవ శరీరానికి బ్యాటరీలా పనిచేస్తుంది. ధ్యానం చేయటం వల్ల ఆ బ్యాటరీ అనేది రీఛార్జ్ అవుతుంది. అందరూ యోగా సాధన చేసి దృఢంగా తయారు కావాలని దృఢమైనటువంటి మనస్తత్వము శరీరతత్వాన్ని కలిగి ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. జూన్ 21వ తేదీన జరుపుకునే యోగా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జిల్లా వ్యాప్తంగా తమ తమ మండల కేంద్రాలలో గ్రామాలలో జయప్రదం చేయాలని కోరారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-దేవరకొండ

అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు వేతనాలు. ,రిటైర్మెంట్ బెనిఫిట్ ,టీచర్ 10 లక్షలు, హెల్పర్ కు 5 లక్షలు ఇవ్వాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో దేవరకొండ సిడిపిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు శాంతా బాయి మాట్లాడుతూ గతంలో 24 రోజుల సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నెలకు 18000 అంగన్వాడీలకు వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రస్తుతం హెల్పర్ కు 50 వేలు ,టీచర్లకు లక్ష రూపాయలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. గతంలో 24 రోజుల సమ్మె చేస్తే నేటికీ సమ్మె కాలము వేతనం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు పని భారం పెరుగుతుంది తప్ప వేతనాల పెరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వము ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలకు అంగన్వాడి టీచర్లను ఆయాలను అర్హులుగా ప్రకటించాలని కోరారు. నూతన ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీలతో చర్చలు జరిపి వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు మణెమ్మ, బాగ్య, స్వప్న, కే బాగ్యలక్ష్మి,వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా భువనగిరి మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ నరాల నిర్మల వెంకట స్వామి యాదవ్ ఆధ్వర్యంలో మండల టాస్కోర్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోల్లపెల్లి పిహెచ్‌సి పరిధి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అంగన్వాడిలో 11,800 మంది పిల్లలందరి లక్ష్యంగా ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీన నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల టీచర్లు, యాజమాన్యం అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ యామిని, శృతి, ఎమ్ఈఓ నాగవర్ధన్ రెడ్డి ఐసిడిఎస్ సూపర్ వైజర్ వైదేహి, ఆరోగ్య పర్యవేక్షక సిబ్బంది శోభారాణి, రేణుక, విజయ, అరుణ ప్రఫుల్ల, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించవలసిన సర్వసభ్య సమావేశం కోరం పూర్తి కాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశం నిర్వహించే నూతన తేదీని త్వరలో ప్రకటిస్తామని అన్నారు.

పుస్తెలతాడు దొంగతనం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం రాత్రి కంబలపల్లి స్వామి, ఇతని భార్య కంబలపల్లి అండాలు ఇంటి బయట నిద్రిస్తుండగా అర్ధరాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి అండాల మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించినాడు కంబలపల్లి స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై డి సైదాబాబు తెలిపారు.

వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం

నవతెలంగాణ-చివ్వెంల

జేష్టమాస స్వాతి నక్షత్ర సందర్భంగా మండలంలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామికి శ్రీదేవి భూదేవిలతో శ్రీమాన్ రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీమాన్ కృష్ణమాచార్యులు సహకారంతో అత్యంత కళ్యాణం వైభవముగా జరిపించారు. సూర్యాపేట జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి 40 మంది దంపతులు స్వామివారి కల్యాణములో పాల్గొని కనుల పండువగా చేశారు. కల్యాణానంతరము భక్తులకు తీర్థప్రసాదములతోపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 200 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణకుమార్ జూన్ 22 శనివారం రోజున జేష్టమాసపౌర్ణమి సందర్భంగా జరుగు శ్రీసదర్శనహోమం మరుసటి రోజు ఆదివారం జరిగే జేష్టాభిషకం (శతకలశాభిషేకం) లకు అధికసంఖ్యలో భక్తులు పాల్గొనవలసినదిగా తెలియజేస్తున్నామని తెలిపారు.

సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికై బంజారాహిల్స్ హైద్రాబాద్‌లో నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ నవీన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 మందిని రాత పరీక్షల ద్వారా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. డిగ్రీ ఉతీర్ణులైన అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు నేటి నుండి జులై 10 వరకు www.tsstudycircle.co.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ 21 జులై 2024 రోజున హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 040-23546552 , 9396621492 సంప్రదించాలన్నారు. హైదరాబాద్లో ఉన్న రాష్ట్ర స్టడీ సర్కిల్ నందు ఈ సంవత్సరం ఉచిత శిక్షణ కొరకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన, రూ.3.00 లక్షల కన్నా తక్కువ తల్లి తండ్రుల వార్షిక ఆదాయం గల ఎస్సి , ఎస్టీ , బీసీ (బిసి -ఇ, పిడబ్ల్యుడి) లకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనము వసతితో కూడిన పది నెలల కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఎస్ఎల్‌బిసి పనులు త్వరలో ప్రారంభిస్తాం



- డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి
- ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

పదేళ్లుగా పడావు పడ్డా ఎస్ఎల్బీసీ పనులను త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఎస్ఎల్‌బిసి పనులను పూర్తి చేసి నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ఈనెల 28వ తేదీన దిండి ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను త్వరగా పూర్తి చేయాలి. డిండి కాలువల ఆధునికరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలి. గత పదేండ్లలో నల్గొండలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు.జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతుల ఉసురు పోసుకుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరికి అభివృద్ధి, సంక్షేమం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ, ఈఈ లు, డిఈ లు, ఏఈలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భర్తపై భార్య బంధువులు దాడి.. వ్యక్తి మృతి!

నవతెలంగాణ-పాలకీడు



మండల పరిధిలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో విసిగిపోయిన ఓ మహిళ బంధువులతో కలిసి భర్తపై దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. 2009 సంవత్సరములో మండలంలోని మూసిఒడ్డు సింగారం గ్రామానికి చెందిన ఆరుట్ల చిరంజీవి(41), గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన రాయి అరుణను ప్రేమవివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. ఓ ప్రయివేటు ఉద్యోగం చేసే చిరంజీవి గత లాక్ డౌన్ నుండి ఏపనికి వెళ్లడం లేదు. భార్య అరుణ ప్రయివేట్ స్కూల్‌లో టీచరుగా పనిచేస్తోంది. అయితే అనుమానంతో వేధిస్తూ ఆమెను స్కూల్ మాన్పించిగా, పెద్దల సమక్షంలో రాజీ పడినారని స్థానికులు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో అత్తగారి గారి ఇంటివద్ద ఉన్న తన భార్య వద్దకు వెళ్లి గొడవకు దిగాడు. అక్కడ భార్య తరుపు బంధువులు చిరంజీవితో గొడవపడి తాళ్లతో కట్టివేసి కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా కొట్టడంతో కుడి కాలు విరిగి, ఎడమ కాలు , ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. ఘటనా స్థలాన్ని స్థానిక పోలీసులతో పాటు, హుజూర్‌నగర్ సిఐ చరమంద రాజు పరిశీలించారు. మృతుని సోదరుడు ఆరుట్ల నరేందర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్లు స్థానిక ఎస్సై లక్ష్మీనరసయ్య తెలిపారు.

బాధిత కుటుంబాలకు సాయం

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని పారుపల్లి గ్రామంలో కడారి రాములు, రాసమల్ల అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి యాభై కిలోల బియ్యం అందజేయడం జరిగింది. రాసమల్ల అంజమ్మ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బాల మల్లేశం, చైర్మన్ కాలే నర్సింలు, మాజీ సర్పంచులు గౌర బక్కయ్య సీతాల వీరయ్య, జూకంటి వీరయ్య, బి.యాదగిరి, కే.బాలయ్య, బొమ్మగానినరసింహులు, సిద్ధులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో దగ్గుల సాయిలు, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబానికి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నకిర్త కనకరాజు ఆర్థిక సహాయంగా రూ.5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధులు, బయన్న, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యదేవ సమేత అయ్యప్పస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలో శ్రీ సత్యదేవ సమేత అయ్యప్పస్వామి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు గణపతిపూజ, ధ్వజారోహణం, గోమాత పూజ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్-శైలజ, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయకమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉడుగు రమేశ్‌గౌడ్, అంతటి రాము, మంచికంటి భాస్కర్, శంకర్, చింతల సాయిలు, బొడ్డు రాజేందర్, గుర్రం వెంకటేశం, తిరందాసు జగన్నాథం, లింగాచారి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశ ఎంపికలు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలలో ప్రవేశం కొరకు మండల స్థాయి ఎంపికలు ఈనెల 21 నుండి 25వ తేదీ వరకు జిల్లాస్థాయి ఎంపికలు ఈనెల 28న నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కె ధనుంజయులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు తెలంగాణ రాష్ట్ర క్రీడా పాటశాలల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపికలు తేదీ. 21.06.2024 నుండి 25.06.2024 వరకు (సంబంధిత మండల విద్యాధికారి గారు నిర్ణయించిన తేదీ. మాత్రమే) జిల్లా స్థాయి ఎంపికలు తేది.28న నిర్వహించబడతాయన్నారు. ఆసక్తి గల వారు సంబంధిత మండల విద్యాధికారి నిర్ణయించిన తేదీ లలో హాజరు కాగలరు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర), భువనగిరి నందు ఉదయం 8 గం.ల నుండి జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడును. నాల్గవ తరగతిలో ప్రవేశములు కోరు విద్యార్థినీ విద్యార్థుల వయస్సు తేది01.09.2015 నుండి 31.08.2016 వరకు జన్మించిన వారై వుండవలయును. తేది: 28-06-2024 న జిల్లా స్థాయి ఎంపికలకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర), భువనగిరి నందు హాజరగు బాల బాలికలు ఈ దిగువ తెలిపిన సర్టిఫికేట్స్ తప్పని సరిగా తీసుకుని రావలెను. ప్రస్తుతము చదువుతున్న స్కూల్ నుండి పొందిన బోనఫైడ్ విద్యార్హత సర్టిఫికేట్. పాస్ పోర్ట్ సైజు ఫోటోలు (8),3 తరగతికి సంబంధించిన ప్రొగ్రెస్ రిపోర్ట్ కాపీలు,ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రము మండల /జిల్లా స్థాయి ఎంపికల లో పాల్గొను బాల బాలికలకు టిఏ, డిఏలు చెల్లించ బడవు. ఇందుకు సంబంధించిన ఇతర వివరముల కొరకు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గారిని 8309992451 ద్వారా సంప్రదించగలరు.

పుస్తకాలు, పెన్నుల పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మామిళ్ళ గూడం ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ భూతం అరుణకుమారి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపడానికి ఎవరు ముందుకు రావడం లేదని అన్నారు. ప్రజలు ఒక అడుగు ముందుకు వేసి ఆలోచించి ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించాలనే ఉద్దేశంతోనే పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ట్రస్ట్ సహాయ కార్యదర్శి వరగంటి సంధ్యారాణి మాట్లాడుతూ నిరుపేదలకు అభాగ్యులకు తోడుంటామని తెలిపారు. మనకు ఉన్న దాంట్లో ఎంతో కొంత పేదలకు సహకరిస్తూ ముందుకు వెళ్లాలని పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా పేదలకు తోడుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షురాలు బరుగొర్ల నాగమణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండంపల్లి సరోజ, ఉపాధ్యాయురాలు జ్యోతి, పాల్గొన్నారు.

ఎంజీయూ డిగ్రీ సెమిస్టర్ల క్యాలెండర్ విడుదల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ మూడు, ఐదు సెమిస్టర్ల క్యాలెండర్‌ను అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి మంగళవారం విడుదల చేశారు. జూన్ 18 నుండి తరగతులు ప్రారంభించి నవంబర్ 1 నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్నల్ పరీక్షలు, సంక్రాంతి సెలవులు, ప్రిపరేషన్ హాలిడేస్ వివరాలను తెలుపుతూ సర్క్యులర్ జారీ చేశారు.

తీన్మార్ మల్లన్నను సన్మానించిన డాక్టర్ శివప్రసాద్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఉపఎన్నికలలో గెలుపొందిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్‌ను మంగళవారం తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చినకని శివప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థుల కోసం అసెంబ్లీలో తన నిరుద్యోగ అభ్యర్థుల కోసం ఇవ్వాలని కోరారు.

మృతుని కుటుంబానికి సంతాపం

నవతెలంగాణ-మోతె



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి మంద ఉపేందర్ ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మంగళవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మృతి దేహాన్ని సందర్శించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు ఉపాధ్యక్షులు గట్టు శ్రీను సహాయ కార్యదర్శి కంకణాల అంజి గౌరవ అధ్యక్షులు నార్ల రంగయ్య ఈరన్న ఉన్నారు.

పుంజుకోని రియల్ ఎస్టేట్

- దిక్కుతోచని స్థితిలో పెట్టుబడిదారులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టి మూడు పువ్వుల ఆరు కాయలుగా మార్చుకొని రాజ భోగాలు అనుభవించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు కొనుగోలు చేసి తిరిగి అమ్మలేక కొందరు భూమిపై పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులకు ప్లాట్ల విక్రయాలు జరగకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. మధ్యవర్తులు, బ్రోకర్లు రియల్ ఎస్టేట్ జోరుగా సాగినప్పుడు గుంపులు గుంపులుగా తిరిగిన ఘటనలు ఉన్నాయి. ఏ ఒక్కరిని మందలిచ్చినా చేస్తున్న పనిని పక్కకు పెట్టి, రియల్ ఎస్టేట్ చేస్తున్నానని గొప్పగా చెప్పుకునేవారు. నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. మండలానికి చెందిన ఒక వ్యాపారవేత్త 2022 సంవత్సరంలో రెండున్నర ఎకరాలతో వెంచర్ ఏర్పాటు చేయగా ఇప్పటికి పది ప్లాట్లు అమ్మని పరిస్థితి, ముఖ్య కారణం కొందరు స్థానికులు రెండు గుంటలు, గుంట పేరుతో అమ్మకాలు నిర్వహించి నాలా కన్వెర్షన్‌తో, డీటీసీపీ లేఅవుట్ చేయకుండా భూములు విక్రయిస్తున్నారు. డిటిసిపి లేఔట్‌తో నిర్వహిస్తున్న వెంచర్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మున్సిపాలిటీకి 10 శాతం భూమి కేటాయించడం, రోడ్లు ఏర్పాటు చేయడం, విద్యుత్తు సౌకర్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ పైప్ నీటి సదుపాయం, రెడీ టు కన్స్ట్రక్షన్ చేసుకునే విధంగా అన్ని అనుమతులు ఉన్నప్పటికీ భూవిక్రయాలు జరుగుతలేవని వెంచర్ నిర్వాహకులు వాపోతున్నారు. దీనికి గల కారణం అనధికారికంగా గుంటల పేరుతో వెంచర్లు చేసి లవాదేవిలు నిర్వహించడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. కనుచూపుమేరలో అధికారులు తిరుగుతున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని, అన్ని పర్మిషన్లు తీసుకున్నప్పటికీ నష్టపోతున్నామని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. తిరిగి మంచి రోజులు రావాలని కోరుకుంటున్నారు.

పూర్వపరాలు పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్లు

సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో సైతం పూర్వాపరాలు పరిశీలించకుండా గుంటకు రెండు గంటలకు సైతం కక్కుర్తి పడి రిజిస్ట్రేషన్లు చేయడం విడ్డూరం. డీటీసీపీ లేఔట్లను ప్రోత్సహించకుండా అనాదికారికంగా నిర్వహిస్తున్న లేఅవుట్లను ప్రోత్సహించడంతోనే పెట్టుబడులు పెట్టేవారు వెనుకంజ వేస్తున్నారు. గత 5 సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి నెలకొంటుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాపోతున్నారు. తహసిల్దార్ కార్యాలయం పరిధిలో ఎన్ని ఎకరాలు అయినా సరే నాలా కన్వెన్షన్ చేయడానికి అనుమతులు ఉంటాయి. నాలా కన్వర్షన్ తీసుకున్న తర్వాత డీటీసీపీ అనుమతులు పొందకుండా సబ్ రిజిస్టార్‌తో కొందరు వ్యాపారులు ఒప్పందం కుదుర్చుకొని 100, 200 గజాలు సైతం రిజిస్ట్రేషన్ చేయడం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాకుండా పోతోంది. అటు కొనుగోలు చేసే వ్యక్తులు నష్టపోతున్నారు. ఈ కారణంగా డీటీసీపీ అన్ని అనుమతులు పొందిన వారు, నాలా కన్వెన్షన్ చేసి ప్లాట్లు అమ్ముదాం అన్నప్పటికీ, కొనుగోలు దారులు ఎవరూ రావడంలేదని చెబుతున్నారు. ఈ కారణంగా కోట్ల రూపాయలు వెచ్చించి, వెంచర్లలో అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ ప్లాట్ విక్రయాలు జరగడం లేదని వాపోతున్నారు.

సమసమాజ స్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-మోతె



సమసమాజ స్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి అధ్యక్షతన రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ దోపిడి పీడన వివక్షత అణిచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు ఓడించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల అవకాశం ఇచ్చారన్నారు. ఐదు నెలలు గడుస్తున్నా ఆరు హామీలలో రెండు మాత్రమే అమలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నాయకులు పేరెల్లి ఈ దయ ప్రారంభ సూచికంగా పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ శిక్షణా తరగతుల్లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కే సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, కొండ రాములు, నాగం మల్లయ్య చతుర్పల్లి మల్లయ్య, బూడిద లింగయ్య, జంపాల స్వరాజ్యం, ఎర్రబోయిన మల్సూరు, వెలుగు మధు, చేగువేరా కొండ భాస్కర్, దోసపాటి శీను, పల్ల మరియమ్మ, వాడగల సామ్రాజ్యం, జెర్రిపోతుల లచ్చమ్మ రామచంద్ర జాన్ వెస్లీ బోడపట్ల హుస్సేన్ పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- ఎస్సీస్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ నవీన్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

2024-25 సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాల స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ హైద్రాబాద్‌లో నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) ఉచిత శిక్షణ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 మందిని రాత పరీక్షల ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. డిగ్రీ ఉతీర్ణులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు జూన్ 17 నుండి జులై 10 వరకు www.tsstudycircle.co.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష జులై 21న హైదరాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 040-23546552, 9396621492 సంప్రదించగలరనీ కోరారు. హైదరాబాద్లో ఉన్న రాష్ట్ర స్టడీ సర్కిల్ నందు ఈ సంవత్సరం ఉచిత శిక్షణ కొరకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మరియు రూ.3 లక్షల కన్నా తక్కువ తల్లి తండ్రుల వార్షిక ఆదాయం గల ఎస్సీ, ఎస్టీ, బీసీ (బిసి-ఇ మరియు పీడబ్ల్యూడీ) లకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనము వసతితో కూడిన పది నెలల కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.



ముగిసిన శ్రీ కనకదుర్గా దేవి 9వ వార్షికోత్సవ ఉత్సవాలు

నవతెలంగాణ -ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో కనకదుర్గాదేవి ఆలయ 9వ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం ప్రారంభమైన శ్రీ కనకదుర్గాదేవి ఉత్సవాలు ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న పంతులు, ఆలయ కమిటీ సభ్యులు పట్టణంలోని పలు,కుల సంఘాల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగాయి. జూన్ 15వ తేదీ శనివారం అమ్మవారి కలశ స్థాపన, 16వ తేదీ ఆదివారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం,17 తేదీ సోమవారం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుట, 18వ తేదీ భక్తులు బంధుమిత్రులతో కలిసి వనభోజనాలు నిర్వహించారు. వనభోజనాలకు ముందు శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారిని భక్తులందరు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న పంతులు, ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కులసంఘాల నాయకులు పుట్ట మల్లేశం డాక్టర్ చింతకింది మురహరి,బెతి రాములు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుల ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులను మంగళవారం ఎన్నుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నుండి లావుడియ రాజు, చింతల శివ, కుకుట్ల శివాని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామన్నారు. జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసం అదేవిధంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ఉద్యమిస్తామన్నారు. ప్రైవేటు విద్యా సంవత్సరంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకునే విధంగా అదేవిధంగా పరిమిషన్ లేకుండా అడ్మిషన్ ప్రారంభిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకుని, మూసివేసే విధంగా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు అయ్యే విధంగా, పెంచిన మిస్ కాస్మోటిక్ చార్జిల జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది, నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి పెట్టి ప్రభుత్వ బడులు బలపేతం కోసం చర్యలు చేపట్టాలన్నారు. ప్రకటనలకే కాకుండా ఆచరణలో కూడా ఉండాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

పదోన్నతలపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించినటువంటి ఉపాధ్యాయులు బదిలీపై ఇతర ప్రాంతాలకు జిహెచ్ఎం లుగా వెళుతుండడంతో మంగళవారం తోటి ఉపాధ్యాయులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు మరియు తోటి ఉపాధ్యాయులు పదోన్నతులపై వెళ్తున్నటువంటి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, శ్రీనయ్య ,వెంకటేశ్వర్లు, ఎబినేజర్, సూర్య ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలకు అందించినటువంటి ఉపాధ్యాయ సేవలను కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొర్రలోకియా నాయక్, జగదీష్, నల్ల నరసింహ, శ్రీపతిరావు, చంద్రయ్య, జనార్దన్ రెడ్డి, అశోక్ రెడ్డి, సైదా నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ -చిట్యాల టౌన్



మున్సిపాలిట్టి పరిధిలోని శివనేనిగూడెం (ఒకటవ వార్డులో)లో సీసీ కెమెరాలను ఆ వార్డుకు చెందిన మత్స్యపారిశ్రామిక సంఘం చైర్మన్ , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుడు నూతి సైదులు ముదిరాజ్ మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ వార్డులో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను నిరంతర నిఘా ఏర్పాటుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తమ నాయకుడు వేముల వీరేశం అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేసేందుకే కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం సహదేవులు, రుద్రవరం రామచంద్రం, చిర్రబోయిన వెంకటేష్, స్వామి, గణేష్, మధు, నవీన్ పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ఉపసర్పంచ్

నవతెలంగాణ -బొమ్మలరామారం

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మంగళవారం మండలంలోని తిమ్మాపురం గ్రామా ఉపసర్పంచ్ దండుయాదగిరి మర్యాద పూర్వకంగా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కలిసారు.. అనంతరం పుష్పగుచ్చం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా నాయకులు ,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కేసీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, అంకితభావంతో జిల్లా అభివృద్ధికి కృషి

- పాత కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



క్రమశిక్షణ,అంకితభావంతో జిల్లా అభివృద్ధికి కృషి చేశానని వీడ్కోలు అభినందన సమావేశంలో పూర్వ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో పూర్వ జిల్లా కలెక్టర్ వీడ్కోలు, నూతన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు స్వాగత కార్యక్రమం ఘనంగా ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ అంశాలు అలాగే ఇతర శాఖల ద్వారా అమలు అయ్యే పలు పథకాలు వేగవంతం చేసి అర్హులకు పారదర్శకంగా అందచేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో వినూత్న మార్పు తెచ్చి వెబెక్స్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం చూపడం, ఈ-ఆఫీస్ చేపట్టి అన్ని శాఖల ద్వారా కాగిత రహిత పాలన అందించామని తెలిపారు. విద్యావ్యవస్థ పై మెరుగైన పాలన అందించే దిశగా ఎన్నో సంస్కరణలు తెచ్చి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచడం జరిగిందని జిల్లా ఆరో స్థానంలో నిలిచిందని అన్నారు. జిల్లాలో వేసవి తాపం నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించి వేసవిలో ఎక్కడకూడా ఇబ్బందులు కలగకుండా



చూడడం జరిగిందని తెలిపారు. జరిగిన ఎన్నికల్లో జిల్లాలో ఎక్కడకూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రత్యేక కృషి చేసి రాష్ట్ర స్థాయిలో అవార్డ్ అందుకున్నామని తెలిపారు. జిల్లాలో ఉత్సవాలు, జాతరలు పండుగ వాతావరణంలో చేపట్టామని అన్నారు. ఉద్యోగం లో బదిలీ,పదోన్నతులు రిటైర్ మెంట్ సాధారణంగా భావించాలని విధుల్లో క్రమశిక్షణ అంకితాభావంతో పని చేసి మన్ననలు పొందడం గర్వాంగా ఉందని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మహబూబ్ నగర్ లో కలసి పని చేశామని అలాగే జిల్లా అధికారులు , ఇంజనీరింగ్ అధికారులు , ఉద్యోగులు సిబ్బంది మంచి సేవాలందించారని ఈ సందర్భంగా అన్నారు.

జిల్లాలను అభివృద్ధిలో అగ్రగ్రామీగా నిలిపేందుకు సమిష్టి కృషి
జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ సమిష్టి కృషి తో జిల్లా అభివృద్ధి సాధ్యని ఆదిశగా అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేసి జిల్లాను రాష్ట్రంలో అగ్రగ్రామీగా ముందుంచడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ లో కలసి పనిచేసామని బదిలీపై వెళ్తున్న పూర్వ కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ జిల్లాపై ప్రతి అంశంలో ఎంతో పట్టు ఉన్నదని ఎంతో అనుభవశాలి వారి సేవలను ఎప్పటికి వినియోగించుకుంటామని సూర్యాపేట బాధ్యతలు తీసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అలాగే పోలీస్ శాఖ అంశాలు సత్వరమే స్పందించి పరిష్కరించే వారన్నారు.అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, బి.ఎస్. లత మాట్లాడుతూ క్రమశిక్షణ, బాధ్యతలు పూర్వ కలెక్టర్ తో ఎన్నో ఉన్నాయని రెవెన్యూ, స్థానిక సంస్థలు పలు అంశాలు ఎన్నో పరిష్కరించాలమన్నారు. కొత్త కలెక్టర్ ఆధ్వర్యంలో సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్, అధికారులు, ఉద్యోగులు పూర్వ కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ను శాలువలతో సత్కరించి, పుష్ప గుచ్చాలు అందచేసి ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు ఎస్.పి నాగేశ్వర రావు, సిఈ.ఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ సతీష్ కుమార్, ఆర్డిఓ లు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్, సూర్యనారాయణ, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఉద్యోగులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.